వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 117 విశాఖపట్నం, 15 ఫిబ్రవరి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దేశమంతా కురుక్షేత్ర వైపు చూస్తోంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో కురుక్షేత్ర వేదికగా చేపట్టిన లక్ష చండీ మహా యజ్ఞం విజయవంతంగా కొనసాగుతోందని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. గతంలో ఎవరూ చేపట్టని ఈ యాగ ఫలాలు భారతావనికే ఉపయోగపడతాయని అన్నారు. ఈ కారణంగానే జాతీయ ప్రముఖులు, హిందూత్వవాదులు యజ్ఞభూమిని సందర్శిస్తున్నారని, యావత్ భారతావని కురుక్షేత్ర వైపు చూస్తోందని అన్నారు. లక్ష చండీ మహాయజ్ఞంలో నాలుగోరోజు మంగళవారం 6976 పారాయణ హోమాలు నిర్వహించారు. 2వేల మందికిపైగా బ్రాహ్మణులు ఈ క్రతువులో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణతో హాజరైన పండితులతో యాగశాల కళకళలాడింది. యజ్ఞ నిర్వాహకులు గుంతి మాత ఆశ్రమాన్ని సందర్శించిన పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు శ్రీచక్రానికి నవావరణ అర్చన సందర్భంగా హారతులు ఇచ్చారు. ఆశ్రమ ప్రాంగణంలోని కాళీమాతకు విశేష పూజలు చేసారు. హర్యానా చీఫ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ డీఎస్ దేశి, ఆర్ ఎస్ ఎస్ ప్రాంతీయ సంచాలక్ పవన్ జిందాల్ తదితర ప్రముఖులు లక్ష చండీ మహా యజ్ఞంలో పాల్గొన్నారు

## ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ సిఇఒలతో 14వ ఎయిరో ఇండియా సమావేశం



**విజయవాడ, (పీఐబీ):** రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ (ఒఇఎం - ప్రాథమిక ఉపకరణ ఉత్పత్తి దారులు) సిఇఒలతో 14వ ఎయిరో ఇండియా సందర్భంగా 14 ఫిబ్రవరి, 2023న సమావేశమయ్యారు. ఈ సంభాషణ సందర్భంగా అంతర్జాతీయ రక్షణ పరిశ్రమకు భారతదేశం పోటీ భూమి ధర ఖర్చులను, నైపుణ్యం కలిగిన మానవ పెట్టుబడి, శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, అంతర్జాతీయ రక్షణ పరిశ్రమకు భారీ దేశీయ రక్షణ మార్కెట్ వంటి చెప్పుకోదగిన ప్రయోజనాలను భారత్ అందిస్తుందని ఆయన పట్టి చూపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రక్షణ తయారీ కంపెనీలు భారతదేశ వృద్ధి కథలో భాగం కావడానికి ఇది అందరికీ విజయాన్ని ఇచ్చే పరిస్థితిగా ఆయన అభివర్ణించారు.

కీలకమైన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంతో పాటుగా, మా ప్రజలకు ఉపాధి కల్పించడం అన్న రెండు లక్ష్యాలను రక్షణ ఉత్పత్తి సాధిస్తోందంటూ రాజ్‌నాథ్ సింగ్ భారత రక్షణ రంగ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రక్షణ పారిశ్రామిక కారిడార్లకు పెట్టుబడుల కోసం

(మిగతా 2లో)

## 26 టూరిస్ట్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన సీఎం



**తాడేపల్లి:** పర్యాటకుల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. పర్యాటక ప్రదేశాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 26 టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు మీ స్నేహితులే అనే భావనను తీసుకురాగలిగామని, ఇంతకుముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షనిస్టులు పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామని అన్నారు.

పర్యాటకుల భద్రత కోసమే ఈ టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 20 పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. యాత్రికులు నిర్భయంగా పర్యాటక ప్రదేశాల్లో గడిపేందుకు ఈ పోలీస్ స్టేషన్లు ఉపయోగపడతాయని అన్నారు.

**టూరిస్ట్ పోలీస్ బూత్:** అదేవిధంగా విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ బూత్ సీఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. పోలీస్ బూత్‌తోపాటు 10 ద్విచక్ర వాహనాలు, రెండు పెట్రోలింగ్ వాహనాలను ప్రారంభించారు. నగరానికి వచ్చే పర్యాటకులకు మరింత భద్రత చేకూరేల బీచ్ పోలీసింగ్‌ను తీర్చిదిద్దారు.

## జాతీయ హోమియో వైద్య విజ్ఞాన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ ఫిబ్రవరి 11, 12 తేదీల్లో హరియాణా రాష్ట్రంలోని పంచకుల (చండీగఢ్) నందు జాతీయ వైద్య విజ్ఞాన సదస్సును ఇంద్రధనుస్సు ఆడిటోరియం నందు ఘనంగా జరిపారు. దేశం నలుమూలల నుండి మరియు విదేశాలలో ఐ.ఐ.హెచ్.పి సంస్థకు హోమియో వైద్యులు సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో 63 మంది హోమియో వైద్యంలో నిష్ణాతులు మరియు హోమియో రిసెర్చ్ చేసిన వారితో అత్యున్నత హోమియో శాస్త్ర విధానములు మరియు ఆధునిక చికిత్స విధానములు బోధించారు.

తదుపరి జరిగిన ఐ.ఐ.హెచ్.పి జాతీయ ఎన్నికలో నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్.జి.రాజేంద్ర ప్రసాద్ దక్షిణ భారత్ కు జాతీయ జాయింట్ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ మరియు పాండిచ్చేరి

(మిగతా 2లో)

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈ నెల 26 నుండి జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కి పకడ్బందీగా ఏర్పాట్లు గావించాలని అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షలు జరుగు రోజులలో విద్యుత్ కి అంతరాయం లేకుండా చూడాలని ఏపిఈపీడిసిఎల్ అధికారులకు తెలిపారు . ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు ఏర్పాటుకు వైద్యాధికారులకు ఆదేశించారు . మంచినీటి సదుపాయం, శానిటేషన్ పనులు జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు.

రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఉమా రాణి మాట్లాడుతూ ఈ నెల తేది 26-02-2023 నుండి 07-03-2023 వరకు ఇంటర్మీడియట్ జనరల్ కోర్సెస్, తేది. 20-02-2023 నుండి 07-03-2023 వరకు ఉదయం 9:00 నుండి 12:00 మధ్యాహ్నం వరకు, మధ్యాహ్నం 2:00 మధ్యాహ్నం నుండి 5:00 సాయంత్రం వరకు ఒకేషనల్ కోర్సెస్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఎథిక్స్ అండ్

(మిగతా 2లో)

## బైక్ రేసులతో బెంబేలెత్తిస్తున్న యువత



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** యారాడ సముద్రతీరంలో యువకులు బైక్ రేస్ పేరుతో చెలరేగిపోతున్నారు మంగళవారం ఇటువంటి దృశ్యాలే పర్యాటకులు ను బెంబేలెత్తించాయి.యారాడ సముద్రతీరంలో యువకులు బైక్ రేస్ పేరుతో చెలరేగిపోతున్నారు మంగళవారం ఇటువంటి దృశ్యాలే పర్యాటకులు ను బెంబేలెత్తించాయి. స్టీల్ ప్లాంట్ రోడ్డులో ఒక ప్రేమ జంట వికృతి చేష్టలతో పారిశ్రామిక వాడ ప్రాంత ప్రజలు మరువకముందే మరోసారి సాగర తీరానికి వెళ్లే పర్యాటకులను భయాందోళనకు గురి చేస్తూ బైక్ రేసర్లు రెచ్చిపోతున్నారు. వరుసగా ఎక్కడ ఖరీదైన బైకులతో యువత చేస్తున్న ఆగడాలను తెలుసుకోవడం పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. యువకులు ఏమవుతారో అని ఆలోచించకుండా వారి తల్లిదండ్రులు ఖరీదైన బైకులను కొనివ్వడం ద్వారా ఇటువంటి క్యాస్ట్ లకు వారు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు తల్లిదండ్రులు నియంత్రించాల్సిన ఈ చేష్టలను ఇకనైనా నిలుపుదల చేయకపోతే సాగర తీరం నకు వెళ్లే వారు ఆందోళనకు గురి కావాల్సి వస్తుంది. ఎప్పుడో ఏదో సంఘటన జరిగినప్పుడే స్పందిస్తున్న పోలీసుల తీరు మారాల్సి ఉందని పలువురు అభిప్రాయం..

## విద్యార్థులకు వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలలో వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కెడిపియమ్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆశక్తి గా పరిశీలించి, వాటిని రూపొందించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న మేథో సంపతిని పెంచేందుకు వైజ్ఞానిక

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ సిఇఒలతో 14వ ఎయిరో ఇండియా సమావేశం

ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రేరకాల గురించి, భారతదేశంలో రక్షణ ఉత్పత్తిలో ఎఫ్‌డిఐలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలు, భాగస్వాముల ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన న్యాయవ్యవస్థ, వ్యాపారం చేయడాన్ని మరింత సులభతరం చేయడం కోసం చేస్తున్న యత్నాల గురించి ఆయన ప్రస్తావించారు.

సహ అభివృద్ధి, సహ ఉత్పత్తి, సరఫరాలంకెలను ఏకం చేయడం, జాయింట్ వెంచర్లు, ఇలా భారతదేశంలో ఉత్పత్తిని ప్రారంభించి ప్రపంచానికి తయారుచేసేందుకు అవకాశాలున్నాయని ఆయన అన్నారు. భారతీయ రక్షణ ఉత్పత్తిలో అంతర్జాతీయ పెట్టుబడులకు సౌకర్యం కల్పించేందుకు సిఇఒలు తమ సూచనలను చేశారు. ప్రైవేటు పరిశ్రమలకు నియంత్రణా అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు.

జనరల్ అటామిక్స్, శాఫ్రాన్, బోయింగ్, ఎంబ్రీర్, రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టంస్ సిఇఒలు, సీనియర్ మేనేజ్‌మెంట్ ఈ ముఖాముఖి సమావేశానికి హాజరయ్యారు. రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనె, డిజి (అక్విజిషన్) శ్రీ పంకజ్ అగ్రవాల్, రక్షణ ఉత్పత్తి అదనపు కార్యదర్శి శ్రీ టి. నటరాజన్, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

### జాతీయ హెూమియో వైద్య విజ్ఞాన సదస్సు

రాష్ట్రాలకు చెందిన 2023-25 సంవత్సరాలకు గాను కార్యనిర్వహణక వ్యవహారాలు జరుపుతారు. గతంలో డాక్టర్ జి.రాజేంద్ర ప్రసాద్ సంస్థకు చెందిన విశాఖ జిల్లా మరియూ ఆంధ్ర రాష్ట్ర శాఖలో అన్ని పదవులు నిర్వహించి పలు కార్యక్రమాలు చేపట్టి సంస్థని దేశంలో ఆంధ్ర శాఖని మోడల్ స్టేట్ గా గుర్తింపుకి కారకులయ్యారు.నగరానికి చెందిన డాక్టర్ యస్.మురళి కృష్ణ, డాక్టర్ కౌముది పద్మమాల, డాక్టర్ డి.నిత్యా, డాక్టర్ సోనియా హెమ్నాని. ఆంధ్ర రాష్ట్రం నుండి డాక్టర్ యమ్.రమణారావు, డాక్టర్.వై.రామాంజనేయులు డాక్టర్ యమ్.రమణరావు వివిధ అంశాలపై ప్రసంగించారు. డాక్టర్ కౌముది పద్మమాల వైద్య విద్యార్థులకు క్విజ్ మరియు డిబేట్ పోటీలు నిర్వహించారు. విశాఖకు చెందిన ఆంధ్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ పి.సతీష్, డాక్టర్ ధవళ మూర్తి లు పాల్గొన్నారు.

### పకడ్బందీగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు ఏర్పాట్లు

హ్యూమన్ వాల్యూస్ పరీక్ష 15.02.23 ( బుధవారం) 10:00 ఉదయం నుండి 1:00 మధ్యాహ్నం వరకు , ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష 17.02.23 ( శుక్రవారం) 10:00 ఉదయం నుండి 1:00 మధ్యాహ్నం వరకు జరుగునని మొత్తం 126 సెంటర్స్ లో నిర్వహిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు సహాయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ లు, జీవీఎంసీ, వైద్య, ఆర్టీసీ , ఏపీఈపిడిసిఇఎల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి

ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల నైపుణ్యతను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టుల రూపకల్పనలో విజయం సాధించాలన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా చక్కని ప్రణాళికతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చంద్రకళ మెమోంటో జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఆన్లైన్ ప్రోగ్రాం విద్యార్థులకు ఎంతో ఉపయోగం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి సెల్ఫ్ అనే ఆన్లైన్ ప్రోగ్రాం ను రూపొందించిన సబ్బవరం మండలం నంగినారపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు ఎస్. సోమేశ్వరరావు లను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అభినందించారు. మంగళవారం ఆయన నంగినారపాడు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు స్వీయ అభ్యాసం- స్వీయ మూల్యాంకనం వైపు ప్రోత్సహించే విధంగా సెల్ఫ్ ప్రోగ్రామును రూపొందించామని వారు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ ఆన్లైన్ ప్రోగ్రాంలో విద్యార్థులు క్లిష్టమైన అంశాల సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని, ఇది ఆన్లైన్ సాధనం కాబట్టి ఎప్పుడైనా ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చు అని పరీక్షలకు ఎస్ ఎస్ సి పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. దానిని పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల బోధనలో వేగంగా క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ప్రత్యేక సరళిని రూపొందించడం అందరికీ ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. వరుసగా అడిగే ప్రశ్నలకు ముందు జవాబు చెప్పిన తరువాతే తదుపరి ప్రశ్న వస్తుందని, చెప్పనట్లయితే దానిని గురించి వివరించే వీడియో వచ్చే విధంగా సిద్ధం చేసినట్లు చెప్పారు. వీడియో చూసి ఆ ప్రశ్నకు తగిన జవాబుని చెప్పినట్లయితేనే ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. దీని మూలంగా విద్యార్థి క్లిష్టమైన అంశాలను నేర్చుకోవచ్చని, క్షుణ్ణంగా తెలుసుకోవచ్చుని చెప్పారు. ఈ టూల్ ఉపయోగించుటకు ఎటువంటి "సాఫ్ట్ వేర్", "యాప్" డౌన్లోడ్ చేసుకోవలసిన అవసరం లేదని పిడిఎఫ్ ద్వారా వినియోగించుకో వచ్చని చెప్పారు. అదేవిధంగా పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో పర్యవేక్షణ చేయడానికి అనువైన "డాష్ బోర్డు"ను కూడా రూపొందించారని తెలిపారు. ఇటువంటి సాఫ్ట్ వేర్ ను తయారుచేసిన ఉపాధ్యాయులను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మండల విద్యాధికారి ఎస్. అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బీచ్ రోడ్డులోని జోడుగుళ్ళపాలెం నుండి ఋషికొండ బీచ్ వరకు అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ కొరకు, ప్రాధాన్యత ఇచ్చి, ఇపటికే చేపట్టిన ఇంజనీరింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్ చే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయించి నిర్ణయిత సమయానికే పనులు పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గుడ్లవానిపాలెం అమ్మవారి గుడి నుండి జూ పార్క్ గేటు వరకు రోడ్డు మార్జిన్ లో మట్టితో కప్పి మొక్కలు ఏర్పాటు చేయాలని, బీచ్ రోడ్డులోను అనువైన ప్రాంతాలలో పార్కింగ్ తో పాటు చిల్లర వర్తకులు వ్యాపారాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసిరావు, డిడిహెచ్ ఎం దామోదర రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, డిసిపి పద్మజ, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.


విశాఖ సమాచారమ్

చదవండి చదివించండి

సెల్: 9393949345



పంచాంగం

బుధవారం 15 -02-2023

శుభకృత్ నామ సంవత్సరము

ఉత్తరాయణం శిశిర రుతువు

పుష్య మాసం

తిథి : బ. దశమి రా. 01.02

నక్షత్రం : జ్యేష్ట సా. 06.44

వర్జ్యం : లేదు





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.


బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## కె విశ్వనాథ్ వాణి జయరాంలకు స్వర నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శారదా స్వర సంగమం ఆధ్వర్యంలో ప్రముఖ దర్శకులు గాయనిమణి పద్మశ్రీ కే విశ్వనాథ్, పద్మభూషణ్ వాణి జయరాంలకు స్వర నివాళి అర్పించారు. విశాఖ పౌర గ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పి జే సుధాకర్, ఆచార్యులు రాజేంద్రప్రసాద్, లోకేష్, చెన్న తిరుమల రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా పాటలు పాడిన గాయని గాయకులను అతిథులు అభినందించారు. లెఫ్టినెంట్ లోకేష్, లక్ష్మి స్వరూప, లక్ష్మి సాత్విక, శ్రీగిరి, శైలజ కుమారి, వెంకటేష్, నాయుడు, నాగలక్ష్మి, కేవిఎల్ రావు, శ్రీదేవి, కవిత, సుజని, శ్వేత, దుర్గా ప్రసన్న, లక్ష్మణ్ తదితరులు వివిధ గీతాలతో ప్రేక్షకులను మెప్పించారు. నాంచారయ్య, ఏ ఎం ప్రసాద్ మంజుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



లిస్ట్ ఆఫ్ అవుట్ - పేషంట్ డిపార్ట్‌మెంట్స్ పనిచేయు వారములు వివరములు - కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం

List of Out Patient Departments, King George Hospital, Visakhapatnam

| OPD NO. | NAME OF OPD / డిపార్ట్‌మెంట్ పేరు | | TIMINGS | DAYS |
|---|---|---|---|---|
| 1 | OP REGISTRATION | ఓపి రిజిస్ట్రేషన్ | 8 AM TO 1 PM | MONDAY TO SATURDAY |
| | IP REGISTRATION | ఐపి రిజిస్ట్రేషన్ | 24 HOURS | DAILY |
| 2 | CASUALTY | క్యాజువాలిటీ | 24 HOURS | DAILY |
| 3 | PHARMACY | ఫార్మసీ | 24 HOURS | DAILY |
| | PHARMACY | ఫార్మసీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 4 | DENTAL OP | డెంటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO THURSDAY & SATURDAY |
| 5 | PHARMACY STORE | ఫార్మసీ స్టోర్ | 10 AM TO 5 PM | 10 AM TO 5 PM |
| 6 | EMERGENCY OT | అత్యవసర ఓటి | 24 HOURS | 24 HOURS |
| 7 | INJECTION ROOM | ఇంజక్షన్ రూమ్ | 8 AM TO 2 PM | 8 AM TO 2 PM |
| 8 | NEURO MEDICINE OP | న్యూరో మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 8 | NEURO SURGERY OP | న్యూరో సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CARDIOLOGY OP | కార్డియాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 8 | CTVS OP | సి టి వి యస్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY,WEDNESDAY,SATURDAY |
| 9 | GENERAL SURGERY OP | జనరల్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 10 | ORTHOPAEDIC OP | ఆర్థోపెడిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11 | PHYSIOTHERAPY | ఫిజియోథెరపీ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 11A | AYURVEDIC OP | ఆయుర్వేదిక్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 12 | UROLOGY OP | యూరోలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 12 | PSYCHIATRY OP | సైకియాట్రీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 13 | X-RAY | ఎక్స్-రే | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 14 | PEDIATRIC SURGERY | పీడియాట్రిక్ సర్జరీ | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | MEDICAL ONCOLOGY OP | మెడికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, FRIDAY |
| 14 | RADIO THERAPY | రేడియోథెరపీ | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 14 | SURGICAL ONCOLOGY OP | సర్జికల్ ఆంకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, WEDNESDAY, SATURDAY |
| 15 | GENERAL MEDICINE OP | జనరల్ మెడిసిన్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 16 | ANTENATAL OP | యాంటినేటల్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 17 | GYNECOLOGY OP | గైనకాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 18 | FAMILY PLANNING OP | ఫ్యామిలి ప్లానింగ్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 19 | PEDIATRICS OP | పీడియాట్రిక్స్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 20 | TB CONTROL | టి బి కంట్రోల్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 21 | IRCU WARD | ఐ ఆర్ సి యు వార్డు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 22 | STD OP | యస్ టి డి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 23 | TRICU | టి ఆర్ ఐ సి యు | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 24 | ENDOCRINOLOGY OP | ఎండోక్రినాలజీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | WEDNESDAY, SATURDAY |
| 24 | GASTROENTROLOGY(LIVER)OP | గ్యాస్ట్రోఎంట్రాలజీ (లివర్) ఓపి | 8 AM TO 2 PM | MONDAY |
| 24 | PLASTIC SURGERY OP | ప్లాస్టిక్ సర్జరీ ఓపి | 8 AM TO 2 PM | TUESDAY, THURSDAY, SATURDAY |
| 24 | NEPHROLOGY OP | నెఫ్రాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY, FRIDAY |
| 25 | DERMATOLOGY OP | డెర్మటాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 26 | CLINICAL LABORATORY | క్లినికల్ ల్యాబొరేటరీ | 24 HOURS | DAILY |
| 27 | BLOOD CENTRE | బ్లడ్ సెంటర్ | 24 HOURS | DAILY |
| 28 | CARDIOLOGY WARD | కార్డియాలజీ వార్డ్ | 24 HOURS | DAILY |
| 29 | RADIOLOGY (SCAN) | రేడియాలజీ ( స్కాన్) | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 30 | OPHTHAMOLOGY OP | ఆప్తమాలజీ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 31 | NUCLEAR MEDICINE | న్యూక్లియర్ మెడిసిన్ | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 32 | ART CENTRE OP | ఎ ఆర్ టి సెంటర్ ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 33 | DEIC OP | డి ఈ ఐ సి ఓపి | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |
| 34 | ALCOHOL DRUG & DE-ADDICTION CENTRE OP / ఆల్కహాల్ డ్రగ్ & డి-అడిక్షన్ సెంటర్ ఓపి | | 8 AM TO 2 PM | MONDAY TO SATURDAY |

*SUNDAY OP HOLIDAY.
*24 HRS IN-PATIENT CASE SHEETS COUNTER WILL BE AVAILABLE

SUPERINTENDENT
KING GEORGE HOSPITAL
VISAKHAPATNAM

## వయో వృద్ధుల చట్టం-2007పై విస్తృత అవగాహన కల్పించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):**
వయో వృద్ధుల చట్టం-2007పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ, హెల్ప్ ఏజ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన వయో వృద్ధుల చట్టం-2007పై ప్రత్యేక అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతులు, రెవెన్యూ, పోలీస్, వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2007 సంవత్సరంలో వయోవృద్ధులు చట్టం చేయడం జరిగిందన్నారు. ఈ చట్టంపై మరింత విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టరు తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీసు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో కృషిచేయాలన్నారు. అదేవిధంగా వయోవృద్ధుల సమస్యలు, పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ -14567 ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెంబర్ను ఉపయోగించుకోవచ్చని, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వయోవృద్ధుల సమస్యలపై సరైన మార్గనిర్దేశం చేస్తుందని కలెక్టరు తెలిపారు. జిల్లాలో మరిన్ని సీనియర్ సిటిజన్స్, రెసిడెన్స్ సిటిజన్స్ అసోసియేషన్ల ఏర్పాటుకు అధికారులు కృషిచేయాలని కలెక్టరు కృతికా శుక్లా సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరు హెల్ప్ ఏజ్ ఇండియా రూపొందించిన ఎల్డర్ లైన్ జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ పోస్టర్ ను విడుదల చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధులు పీపీటీ ద్వారా అధికారులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, కాకినాడ కమిషనర్ కె.రమేష్, ఆర్డీవో బీవీ రమణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. హేమలతా దేవి, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రెసిడెంట్ వెంపర్ల నారాయణ మూర్తి, కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రెసిడెంట్ బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సభ్యులు రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఎల్డర్ లైన్ ప్రతినిధి పుష్పాంజలి, హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి మృణాల్ ఇతర అధికారులు తదితరులు హాజరైయ్యారు.

## ఇప్పటిదాకా రూ.1.9 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం: అమర్నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సదస్సుకు ప్రచారం కల్పించేందుకు రాష్ట్ర సర్కారు దేశవ్యాప్తంగా పలు నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బెంగళూరులోనూ నేడు రోడ్ షో నిర్వహించగా... ఏపీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్ లో ఏపీదే అగ్రస్థానం అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ.1.9 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు కేటాయించేందుకు 49 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. పరిశ్రమల కోసం మరో లక్ష ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందని వివరించారు. రాష్ట్రంలో 3 ఇండస్ట్రియల్ కారిడార్లు ఉన్నాయని పేర్కొన్నారు.

## శాసన మండలి ఎన్నికలకు నోడల్ అధికారులను నియమించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు జిల్లాలో నోడల్ అధికారులను నియమిస్తూ, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 13న ఎంఎల్సి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో, వివిధ రకాల పనులను, విభాగాలను ఈ నోడల్ అధికారులు పర్యవేక్షించనున్నారు.

1. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ,
( ఎం సి సి ), లా అండ్ ఆర్డర్, డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ ప్లాన్, అసిస్టింగ్ రిటర్నింగ్ ఆఫీసర్.
కె.వి.రామలక్ష్మి, ఎస్డిసి, ఎల్.పి., సింహాచలం, 9985292437

2. ఎన్నికల కమీషన్ కు నివేదికలు/మీడియా సెల్ కు సమాచారం.
ఎస్ . వెంకటేశ్వర్లు, ఎస్ డిసి, ఎస్ హెచ్ 16, విశాఖపట్నం, 9441140194.
సిహెచ్ .వి .రమేష్, ఎస్ డిటి, ఎస్ హెచ్ 16, 9849911018
బివిఎల్ ఎన్.మూర్తి, ఎస్ డిటి కోఆర్డినేషన్ (H), 9849530239
జెవిఎస్ చంద్రశేఖర్, జెఎ A సెక్షన్, 8341184778.

3.హెల్ప్ డెస్క్, ఎస్ డిసి, కె ఆర్ ఆర్ సి, ఎం. సత్య పద్మ , 9100064971.

4.హెల్ప్ లైన్ మరియు కంప్లయింట్స్ రిడ్రసస్/SMS మోనటరింగ్ మరియు కమ్యునికేషన్ ప్లాన్,
ఎస్.హెచ్. పాషా , ఎడి ఐఎస్ , 8247825057
జెవిఎస్ చంద్రశేఖర్, జెఎ, ఎడ్మిన్ సెక్షన్, 8341184778.

5. మేన్ పవర్ మేనేజ్ మెంట్
ఎల్ .చంద్ర కళ, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, విశాఖపట్నం, 9849909103
ఆర్ .విజయ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, డిస్ట్రిక్స్ సర్వే మరియు లాండ్ రికార్డ్స్ , విశాఖపట్నం, 9866169313

6.ట్రాన్స్ పోర్స్ మేనేజ్ మెంట్
జి. రాజారత్నం, డిప్యుటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్, విశాఖపట్నం, 9984661742
అప్పలనాయుడు, రీజినల్ మేనేజర్, ఎపిఎస్ ఆర్ టిసి, 9959224529

7.ట్రైనింగ్ మేనేజ్ మెంట్
డి. హుస్సేన్ సాహెబ్, ఆర్ డిఒ, విశాఖపట్నం, 9849903825
కె.వేణుగోపాల్, తహసీల్దారు,భీమునిపట్నం , 8008205734
ఎస్.హెచ్. పాషా , ఎ డి ఐ ఓ , ఎన్ ఐ సి , 8247825057
సిహెచ్ అశోక్ , ఈడీఎం , 9866225633

8.మెటీరియల్ మేనేజ్ మంట్,
జె. మాధవి , ఎడి, డిజెబుల్ వెల్ఫేర్, 9398119866

9. అబ్జర్వర్స్,
డి.హుస్సేన్ సాహెబ్, ఆర్ డిఒ, విశాఖపట్నం, 9849903825
ఎస్ .వెంకటేశ్వర్లు, ఎస్ డిసి, ఎస్ హెచ్ 16, 9441140194
టి. ఆనంద కుమార్, తహసిల్దారు, మహారాణిపేట, 9440151095


10. బేలట్ పేపర్స్ / పోస్టల్ బేలట్ పేపర్స్
డి. హుస్సేన్ సాహెబ్, ఆర్ డిఒ, విశాఖపట్నం, 9849903825
జెవిఎస్ఎస్ రామమోహనరావు, ఎస్ డిసి, స్టీల్ ప్లాంట్, 9849903829

11. మీడియా కమ్యునికేషన్
వి. మణిరామ్, ఉప సంచాలకులు, (జిల్లా పౌరసంబంధాల అధికారి), విశాఖపట్నం, 9121215253

12. కంప్యూటరైజేషన్
ఎంజి. చంద్రశేఖర్, డిఐఒ, ఎన్ఐసి, 9492925474

13. బేలట్ బాక్సెస్ మెయింటెన్స్
డి. సత్యనారాయణ, డిప్యూటీ సిఇఒ, జెడ్ పి, విశాఖపట్నం 9154798982
పివివిఎస్ మూర్తి, ఎఒ (ప్లానింగ్) జెడ్ పి, విశాఖపట్నం, 6303715547
వి. శ్యామ్ ప్రసాద్, తహసిల్దారు,సీతమ్మధార, 9949867842

## మానసిక రోగి పిల్లలను మనో రోగి చికిత్స ద్వారా కాపాడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రారంభ దశలో వున్న మనోరోగ చికిత్సకు వైద్యులు వైద్యం అందించడం ద్వారా పిల్లలు మరియు కౌమార వయస్సులో ఉన్న వారిని కాపాడవచ్చని జిల్లా కలక్టరు డా. ఏ.మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మానసిక వైద్యశాలలో పిల్లలు మరియు కౌమార మనోరోగ చికిత్స సూపర్ స్పెషాలిటీ వైద్య కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మాట్లాడుతూ అప్పుడే జన్మించిన బిడ్డ నుండి 18 సంవత్సరముల వయసు లోపు పిల్లలకు మనోరోగ చికిత్సకు సంబంధించి వైద్యం చేయడం జరుగుతుందన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడంతోపాటు వారికి అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గించవచ్చన్నారు. అనంతరం అనసూయ (ఫ్యామిలీ) వార్డును పరిశీలించారు. అనంతరం పిల్లల మరియు కౌమార మనోరోగ చికిత్స వార్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ప్రిన్సిపాల్ డా.జి.బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.అశోక్ కుమార్, మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ జి. సురేష్ కుమార్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


### ఈస్ట్ కోస్ట్ రైల్వే

**క్యాటరింగ్ స్టాల్ ఏర్పాటు**

1. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-DVD-CS4
టెండరు పేరు: దువ్వాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 1 పైన జనరల్ మైనరు యూనిట్ నెంబరు/పేరు CS4 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹10,40,888/-, బయానా: ₹52,100/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

2. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-VSKP-CS7
టెండరు పేరు: విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 8 పైన జనరల్ మైనరు యూనిట్ నెంబరు / పేరు CS7 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹23,37,500/-, బయానా: ₹1,16,900/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: 5,900/-.

3. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-RGDA-M3
టెండరు పేరు: రాయగడ స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 2 / 3 పైన మిల్క్ స్టాల్ యూనిట్ నెంబరు/పేరు M3 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹2,73,750/-, బయానా: ₹14,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

4. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-DVD-CS5
టెండరు పేరు: దువ్వాడ స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 4 పైన జనరల్ మైనరు యూనిట్ నెంబరు-ఉమెన్/పేరు CS5 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹2,30,200/-, బయానా: ₹11,600/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

5. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-SCM-CS6
టెండరు పేరు: సింహాచలం స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 2 పైన జనరల్ మైనరు యూనిట్ నెంబరు-ఉమెన్/పేరు CS6 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹4,38,888/-, బయానా: ₹22,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

6. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-DVD-M1
టెండరు పేరు: దువ్వాడ స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 1 పైన మిల్క్ స్టాల్ యూనిట్ నెంబరు/పేరు M1 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹1,97,778/-, బయానా: ₹10,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

7. టెండరు ప్రకటన నెం. ET-SRDCM-CATG-SCM-CS2
టెండరు పేరు: సింహాచలం స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 1 పైన జనరల్ మైనరు యూనిట్ నెంబరు-ఉమెన్/పేరు CS-2 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు.
ప్రకటిత విలువ: ₹95,000/-, బయానా: ₹5,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,950/-.

పని పూర్తి చేయు కాలం: 5 సంవత్సరాలు (అన్ని టెండర్లకు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 22.02.2023న 1100 గంటలకు (అన్ని టెండర్లకు).
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/ వాల్తేరు
PR-1003/N/22-23


## 2024లోనూ బీజేపీకి ఎదురులేదు: రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ మోడీ హవాపై అమిత్ షా

**న్యూఢిల్లీ:** వచ్చే సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర హెూంమంత్రి అమిషా కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీకి దేశంలో పోటీ లేదని అమిత్ షా స్పష్టం చేశారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన స్పందించారు. దేశంలోని ప్రజల జీవితాల్లో క్షేత్రస్థాయి నుంచి సానుకూల మార్పులను తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.

దేశ ప్రజలు మోడీతో ఉన్నారన్న అమిత్ షా దేశంలోని ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న గత ఎనిమిదేళ్లలో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిన సేవలే మరోసారి తమ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు కేంద్ర హెూంమంత్రి. భారతదేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా దేశం నిలబడిందని అమిత్ షా అన్నారు. దేశం పురోగతి, దేశాన్ని సురక్షితంగా మార్చడం, ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మార్చడం నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటన్నారు. ఇది ప్రపంచంలో భారత్ సాధించిన విజయాలకు గుర్తింపు ఉందని వ్యాఖ్యానించారు.

బీజేపీ సాధించిన విజయాలివేనంటూ అమిత్ షా తన ప్రభుత్వ విజయాలపై అమిత్ షా మాట్లాడుతూ.. ఎనిమిదేళ్ల తక్కువ కాలంలోనే దేశంలోని 60 కోట్ల మంది పేదల జీవన ప్రమాణాలను పెంచడానికి మేము ప్రయత్నించాము. ఇందులో మేము విజయం కూడా సాధిం చాము. మేం సాధించినవి చాలా విజ యాలు ఉన్నాయి. రైల్వేలో పెద్ద మార్పు లు ఉన్నాయి. అంతరిక్ష రంగంలో కొత్త విధానంతో.. అగ్రగామిగా ఉండేందుకు సిద్ధమవుతున్నాము. కొత్త విధానంతో మేము డ్రోన్ రంగంలో ముందుకు సాగుతున్నాము' అని అమిత్ షా తెలిపారు. 'వామపక్ష తీవ్రవాదం ముగిం పు దశకు చేరుకుంది. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై మా ఏజెన్సీల నియంత్రణ, ఆధిపత్యం ఉంది. ఈశాన్య ప్రాంతంలో చాలా సమస్యలకు మేము పరిష్కా రాలను కనుగొన్నాము. 8,000 మంది తీవ్ర వాద సంస్థల సభ్యులు జన స్రవంతిలో చేరే లా చేశాం' అని అమిత్ షా తెలిపారు.

ప్రతిపక్షమే లేదు.. రాహుల్ ప్రభావంపై అమిత్ షా ఏమన్నారంటే? 2024లో ప్రధాన ప్రతిపక్షం గురించి అడిగినప్పుడు.. అది "దేశ ప్రజలచే నిర్ణయించబడుతుంది' అని షా అన్నారు. 'ఇప్పటి వరకు ప్రజలు లోక్‌సభలో ఏ ఒక్క పార్టీకి ప్రధాన ప్రతిపక్షం అనే ముద్ర వేయలేదు' తనదైన శైలిలో స్పందించారు. భారత్ జోడో యాత్రపై, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎదిగే అవకాశంపై అమిత్ షా మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయని, (భారత్ జోడో యాత్ర) ప్రభావం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ మోడీ హవా ఉంటుందన్న అమిత్ షా కేంద్ర ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు సమర్థవంతంగా చేరాయని కేంద్ర సహకార శాఖ మంత్రి షా అన్నారు. త్రిపురలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటికి భోజనం చేసేందుకు వెళ్లాను.. మరుగుదొడ్డి, గ్యాస్ సిలిండర్, కరెంటు, కుళాయి నీరు, ఆయుష్మాన్ భారత్ కార్డు చూపించారు.. ఇవన్నీ పేద కుటుంబానికి చేరాయి" అని అమిత్ షా తెలిపారు. కేంద్ర పథకాలు ప్రతి పేద ఇంటికి చేరుతున్నాయన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో బీజేపీకి దేశంలో పోటీ లేదని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీతో ముందుకు సాగుతారన్నారు.

## లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ వద్ద 'ఆరోగ్యం కోసం సైకిల్' ర్యాలీ నిర్వహించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ



**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీలో 'ఆరోగ్యం కోసం సైకిల్ అనే నినాదంతో సైక్లాథాన్‌ను నిర్వహించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శారీరక, మానసిక సంరక్షణ అవసరం పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ అనుకూలమైన రవాణా వ్యవస్థ అవసరాన్ని ప్రజలకు విస్తరించాలన్న లక్ష్యంతో మంత్రిత్వ శాఖ సైకిల్ ర్యాలీలతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

సైక్లథాన్, సైకిల్ ర్యాలీ లేదా 'ఆరోగ్యం కోసం సైకిల్' పేరుతో మంత్రిత్వ శాఖ ఈ రోజు మొత్తం 1.56 లక్షల ఆయుష్మాన్ భారత్ %--% హెల్త్ అండ్ వెల్ నెస్ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభించిన "స్వస్థ మాన్, స్వస్థ ఘర్" ఏడాది పొడవునా ప్రచారంలో భాగంగా ఈ కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహనను ప్రోత్సహించడం మెరుగు పరచడం లక్ష్యంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.యోగా, జుంబా, టెలి కన్సల్టేషన్, నిశ్చయ్ పోషణ్ అభియాన్, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఔషధాల పంపిణీ, మరియు డ్రగ్ డిస్ట్రిబ్యూషన్, రక్తహీనత పరీక్షలు దేశంలోని అన్ని ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లలో నిర్వహించడంతో పాటు ప్రతి నెల 14వ తేదీన ఆరోగ్య మేళాలు కూడా నిర్వహిస్తారు.

ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి మరింత ప్రచారం కల్పించడానికి సైకిల్ తొక్కడం పట్ల ఉత్సాహం చూపిస్తూ "గ్రీన్ ఎంపీ" అని గుర్తింపు పొందిన కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం సైకిల్ తొక్కాలని ప్రజలను సూచించారు. లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆరోగ్యం, శరీర దృఢత్వానికి ప్రాధాన్యత ఇస్తూ శారీరక, మానసిక ఆనందం పొందాలని కోరారు. శారీరక శ్రమ అనేక అంటువ్యాధులు, జీవనశైలి వల్ల సంక్రమించే వ్యాధులను దూరం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## శాసన మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శాసన మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఆదేశించారు. మార్చి 13న ఎంఎల్సి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికల విధులకు వివిధ రకాల పనులను, విభాగాలను పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఓ, ఎపిఓలకు శిక్షణ తరగతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి ఎస్డీసీ , సింహాచలం కె వి రామలక్ష్మి చూడాలన్నారు . హెల్ప్ లైన్ , కంప్లైంట్స్ , ఎస్సెమ్మెస్ మోనిటరింగ్ పాషా, ఎన్ ఐ సి చూడాలని ఆదేశించారు. ఎన్నికల మెటీరియల్ కు సంబంధించి అందరి నోడల్ అధికారులతో జె . మాధవి ,ఎడి డిజెబుల్ కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ కు రిపోర్టులు , మీడియా సెల్ కు సమాచారం పంపేందుకు ఎస్డీసీ వెంకటేశ్వర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రిని ముందుగానే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ నిర్వహిస్తారని తెలిపారు . సూక్ష్మ పరిశీల కులుగా ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఎస్డీసీ వెంకటేశ్వర్లు , తహసీల్దార్ ఆనందకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు . మీడియా కమ్యూనికేషన్ వి.మణిరామ్ జెడి , సమాచార శాఖ నిర్వహిస్తారని వెల్లడించారు . స్ట్రాంగ్ రూం వద్ద ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పనులపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. నామినేషన్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్వో శ్రీనివాసమూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఈఆర్వోలు, ఎఈఆర్వోలు ,ఎస్డీసీలు , సీఈఓ జెడ్పి , ఎడి డిజెబుల్ వెల్ఫేర్ , కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో శ్రీనివాసమూర్తి సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం కలక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి డీఆర్వో శ్రీనివాసమూర్తి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థి గా పోటి చేయు వ్యక్తి రాష్ట్రములో ఏదైనా ఒక అసెంబ్లీ నియోజక వర్గంలో ఓటరుగా నమోదు అయి ఉండాలన్నారు. పోటీ చేయు అభ్యర్థి ఓటరు గా నమోదు అయి ఉన్న సర్టిఫైడ్ ఎలక్టోరల్ రోల్ సమర్పించాలన్నారు. నామినేషను వేయుటకు జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.10,000/-, ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు రూ. 5000/- దరావతు సొమ్మును నగదు రూపములో గాని చలాన రూపంలో కాని చెల్లించాలని పేర్కొన్నారు. నామినేషను ధాఖలు చేయటం కోసం వచ్చినప్పుడు రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్లకు వచ్చిన తరువాత 3 వాహనాలు మరియు అభ్యర్థి తో కలిపి ఐదుగురు వ్యక్తులు మాత్రమే రావాలన్నారు. నామినేషన్ వేసిన వెంటనే ప్రతిజ్ఞ చేసి రిటర్నింగ్ అధికారి సమక్షంలో సంతకం చేయాలన్నారు. ఒక అభ్యర్థి అత్యధికంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చునన్నారు . పోటీ చేయుచున్న అభ్యర్థి భారత పౌరుడై, 30 సంవత్సరముల వయసు నిండి ఉండాలన్నారు. అనంతరం పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఎన్నికల నోడల్ అధికార్ల నియామకం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నోడల్ అధికార్ల నియామకం జిల్లాలో చేపట్టారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సిబ్బంది యాజమాన్యం (మేన్ పవర్ మేనేజిమెంట్) నోడల్ అధికారిగా జిల్లా ఆర్థిక ప్రణాళిక అధికారి, రవాణా యాజమాన్య నోడల్ అధికారులుగా జిల్లా రవాణా అధికారి, జిల్లా ప్రజా రవాణా అధికారి., శిక్షణా యాజమాన్య నోడల్ అధికారులుగా పాలకొండ సబ్ కలెక్టర్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి., మెటీరియల్ మెనేజిమెంట్ నోడల్ అధికారిగా జిల్లా గ్రామ పంచాయితీ అధికారి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారిగా పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, ఎన్నికల పర్యవేక్షకుల నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి, బాలెట్ పేపర్ నోడల్ అధికారిగా జిల్లా సరఫరా అధికారి, మీడియా సెల్ నోడల్ అధికారిగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, హెల్ప్ లైన్ మరియు కంప్లైంట్స్ పరిష్కారం నోడల్ అధికారిగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, లైవ్ వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిగా డి.ఆర్.డి.ఏ పిడి, కంప్యూటరైజేషన్, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరా, వెబ్ కాస్టింగ్, సాఫ్ట్ వేర్ తదితర అంశాల నోడల్ అధికారులుగా ఇడిఎం, ఎన్.ఐ.సి, హ్యాండ్ హెూల్డింగ్ వ్యక్తులు ఇన్ ఛార్జ్ లుగా నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు మంగళ వారం నోడల్ అధికార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులు నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు అప్పగించిన బాధ్యతలను పక్కాగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా.ఓ.దిలీప్ కిరణ్, సంబంధిత నోడల్ అధికార్లు పాల్గొన్నారు.

## ఎమ్ ఎల్ సి ఎన్నికల ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి నెలలో జరగబోవు ఎమ్ ఎల్ సి ఎన్నికల ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ స్థానిక స్వర్ణ భారతి స్టేడియం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్ ఎల్ సి ఎన్నికల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కౌంటర్స్ ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి పొరపాటుకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తాశీల్దార్ లు రెవెన్యూ , జివియమ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 13 న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు , డిఆర్వో ల తో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రారంభం కానున్నందున , దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా నుండి కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున , జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఈఆర్వోలు ,ఏఈఆర్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆవును హత్తుకునే దినోత్సవం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కౌహగ్ డే గా కేంద్ర పశుసంవర్ధక బోర్డు ప్రజలను కోరడంతో ద్రాక్షారామ గోశాలలో ఉన్న గోవులకు నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు వాటికి ఆహారం పెట్టి ఆలింగనం చేసుకున్నారు, అనంతరం యాట్ల మాట్లాడుతూ మనదేశంలో గోవులను గోమాతగా, కామధేనువుగా పూజిస్తాము,అటువంటి గోవులను గోసంరక్షణ పేరుతో వాటిని రహస్యంగా అమ్ముకొని వాటిని చంపి సొమ్ము చేసుకొనేవారిపై ప్రభుత్వం నిఘా పెట్టి అటువంటివారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు,ఇటీవలే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గోవులను చంపితే ఉరిశిక్ష విదించాలని జీవోజారీ చేయడం గోవులకు శుభధాయకం అని, అదే విధంగా మనరాష్ట్రంలో కూడా ఈ విధమైన చట్టం జారీ చెయ్యాలని, ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చెయ్యాలి,నిఘావ్యవస్థను ముమ్మరం చెయ్యాలి,గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని డిమాండ్ చేసారు

## చెల్లంపేట ఏనుగు బాధిత కుటుంబాన్ని ఆదుకోండి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం బలిజపేట మండలంలోని చెల్లంపేట గ్రామానికి చెందిన ఏనుగు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. మంగళవారం పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా ఫారెస్ట్ అధికారిణి జిఏపి ప్రసూన ను జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, సిరిపురం శంకర్ తదితరులు కలిసి ఏనుగుల భారి నుండి జిల్లా ప్రజలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం బలిజిపేట మండలం చెల్లంపేట గ్రామానికి చెందిన అడపా దేశి నాయుడును ఏనుగులు పొట్టన పెట్టుకున్నాయని, ఆ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఇప్పటివరకు జిల్లాలో ఏనుగులు మారణ హోమాన్ని సృష్టిస్తూ పదిమంది వరకు మట్టు పెట్టా యన్నారు. భవిష్యత్తులో ప్రజల ప్రాణాలు పోకుండా ఏనుగుల నుండి రక్షణ కల్పించాలన్నారు. అలాగే ఏనుగుల ధ్వంసం చేసిన రైతుల పంటలు, ఆస్తి నష్టానికి నష్టపరిహారం బకాయిలు చెల్లించాలన్నారు. జిల్లా ప్రజలకు ఏనుగుల భారి నుండి శాశ్వత పరిష్కారం కల్పించాలన్నారు. కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాలలోని ఆయా మండలాల్లో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న గజరాజుల నుండి ప్రజలకు విముక్తులను చేయాలన్నారు ఈ సందర్భంగా ఆమెకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారిణి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే కొమరాడ మండలం ఆర్తాం గ్రామానికి సమీపంలో ఉన్న కొండ ప్రాంతాన్ని ఏనుగులకు ఆవాసంగా మార్చేందుకు గాను సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించామన్నారు.

# బ్యాంకింగ్ సేవలు విస్తరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో బ్యాంకింగ్ సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు ఆర్థిక సేవలు అందించడం, ఆర్థిక అక్షరాస్యత కల్పించడం ధ్యేయంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులకు బ్యాంకింగ్ సేవలు మరింత వేగంగా విస్తృతం కావాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు జిల్లాలో పక్కాగా అమలు చేయాలని ఆయన సూచించారు. బ్యాంకు సేవలు విస్తృతం చేయడంతో పాటు ఆర్థిక నేరాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. దీనిపై ఆర్థిక అక్షరాస్యత కల్పించవలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. యువతను బ్యాంకింగ్ సేవలు వినియోగించు కోవడంలో భాగస్వామ్యం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్న ప్రైవేట్ వ్యక్తులను ప్రజలు ముఖ్యంగా గిరిజనులు, రైతులు రుణాలకు ఆశ్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. వీటి వలన తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలోకి వెళుతున్నారని ఆయన చెప్పారు. అటవీ ఉత్పత్తులు, ఇతర పంటల సాగుకు రుణాలు అవసరమని, రుణాలు ఉదారంగా మంజూరు చేయాలని కోరారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములకు వ్యవసాయ భూములతో సమానంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. విద్యా రుణాలు అందించాలని, పశు సంవర్ధక యూనిట్లకు రుణాలు అందించాలని ఆయన అన్నారు. మండల స్థాయిలో శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. నిబంధనల మేరకు జనాభా పరంగా ఏర్పాటు చేయవలసిన బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో భారతీయ స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఏ.ఏ.హసీబ్, రిజర్వ్ బ్యాంకు ఏజీఎం ఏ. నాగ ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఏ.ఈశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య, డి.ఆర్.డి.ఏ పి.డి పి. కిరణ్ కుమార్, టి.పి.ఎం.యు ఏపిడి వై. సత్యం నాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారామ్, శ్రీకాకుళం డి.సి.సి.బి సి.ఇ.ఓ వర ప్రసాద్, ఇతర బ్యాంకుల నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి అంధబాలిక హత్యపై ఏపీ మంత్రి కీలక వ్యాఖ్యలు



అమరావతి: తాడేపల్లి అంధబాలిక హత్యోదంతంపై హోంమంత్రి తానేటి వనిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మహిళలకు ఇబ్బందులు కలిగితే ప్రభుత్వం వెంటనే స్పందిస్తోందని తెలిపారు. తాడేపల్లి అంధబాలిక హంతకుడిని వెంటనే అదుపులోకి తీసుకున్నామన్నారు. అంధ బాలికను గంజాయి మత్తుతో హత్య చేయలేదని... వ్యక్తిగత కక్షతో హత్య చేశారని తెలిపారు. ఇరుగుపొరుగు కావడంతో అంధ బాలిక హత్య జరిగిందని వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టు గంజాయి మత్తులో హత్య చేయలేదని.. మద్యం మత్తులో హత్య చేశారని అన్నారు. గంజాయి మీద ఉక్కు పాదం మోపుతున్నా.. ప్రభుత్వం మీద నిందలు వేసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఇలాంటి ఘటనలు జరిగితే.. అప్పటి ప్రభుత్వం నిందితుల పక్షానే నిలబడేవారని ఆరోపించారు. తామెందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి చనిపోతే చంద్రబాబు నాడు సీఎం పదవికి రాజీనామా చేశారా అని నిలదీశారు. కందుకూరు, గుంటూరు సంఘటనల్లో 11 మంది చనిపోతే ఎమ్మెల్యే పదవికి చంద్రబాబు రాజీనామా చేశారా అంటూ తానేటి వనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే సీతానగరం అత్యాచరం ఘటనలోని ఇద్దరు నిందితుల్లో ఒకరిని అప్పుడే పట్టుకున్నామని తెలిపారు. రెండో వ్యక్తిని పట్టుకోవడం కొంచెం కష్టంగా మారిందన్నారు. పట్టుబడని రెండో వ్యక్తికి కుటుంబం లేదని... ఎక్కడెక్కడో తిరుగుతున్నాడని అన్నారు. పదే పదే సిమ్ కార్డులు మారుస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి కారణాలతో రెండో నిందితున్ని పట్టుకోవడం కష్టమవుతోందన్నారు. ఇబ్బందులున్నా.. రెండో నిందితున్ని పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని హోంమంత్రి వనిత పేర్కొన్నారు.

**అంధబాలికపై అమానుషం...**

కాగా... నిన్న సీఎం నివాసానికి కూత వేటు దూరంలో అమానుష ఘటన జరిగింది. కంటి చూపు లేని ఎస్తేరు రాణి అనే 17 ఏళ్ల యువతిని రాజు అనే వ్యక్తి గంజాయి మత్తులో అతి కిరాతకంగా నరికి చంపాడు.

అసలేం జరిగిందంటే... కంటి చూపులేని రాణి ఇంట్లోనే ఉంటుండగా తల్లి కూలిపనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉంటున్న రాజు... యువతిపై కన్నేశాడు. అప్పుడప్పుడూ యువతి ఇంటికి వచ్చి మాట్లాడుతుండటంతో స్థానికులు ఎవరూ పట్టించుకోలేదు. అయితే యువతి ఇంట్లో ఒంటరిగా ఉండటం... పైగా అంధురాలు కావడంతో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. రాజు వేధింపులు క్రమక్రమంగా పెరగడంతో ఈ విషయాన్ని యువతి తన అమ్మకి, పెద్దమ్మకు తెలిపింది. దీంతో రాజును యువతి తల్లి నిలదీయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో రాణిపై రాజు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయాడు. అప్పటికే గంజాయి మత్తులో ఉన్న రాజు అక్కడే ఉన్న గొడ్డలితో రాణిని తలపై అనేకమార్లు కత్తితో నరికాడు. దీంతో యువతి తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే రాణి ప్రాణాలు కోల్పోయింది. ఘటన జరిగిన వెంటనే రాజు అక్కడి నుంచి పరారయ్యాడు. కళ్లు కనిపించని తమ బిడ్డని చంపిన రాజుని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. సమాచారం అందిన వెంటే పోలీసులు అక్కడకు చేరుకుని ఘటనా స్థలంలో మారణాయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఆపదలో ఆదుకున్న...పి టి ఎల్ యు సభ్యులు



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఇటీవల తాను నివసిస్తున్న ఇల్లు అగ్నిప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన ప్రైవేట్ టీచర్ జె, వెంకటరమణ కుటుంబానికి ప్రైవేట్ టీచర్స్ %డ% లెక్చరర్స్ యూనియన్( పి టి ఎల్ యు) తరుపున 15,000/- విలువైన నిత్య అవసర వస్తువులు మరియు కొంత నగదు ను ఆయన కి అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ మాకు ఎవ్వరూ సాయం చేసేవారు లేరని,మేము ఎంతో మానసికంగా కృంగి ఉన్న సమయంలో ప్రైవేట్ టీచర్స్%డ%లెక్చరర్స్ యూనియన్(పి టి ఎల్ యు) తమ సొంత కుటుంబంగా భావించి మాకు అన్నివిధాలుగా అండగా నిలిచి మా కుటుంబాన్ని ఆదుకున్నందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేశారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రాజు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లల కన్వీనర్ వై.వెంకటేశ్వర రావు ,జాయింట్ సెక్రటరీ వల్లూరి నరసింహం ,కన్వీనర్ శ్రీనుబాబు,బలెం సతీష్,బందే కృష్ణార్జున,సెట్టి ప్రసాద్ ,రాష్ట్ర మహిళా కన్వీనర్ శ్రీమతి వేదాల రూబీ జీనా ,తూర్పు గోదావరి జిల్లా మహిళా కన్వీనర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ప్రముఖ మంత్రులు ను మర్యాద పూరకంగా కలిసిన టిడ్కో ఛైర్మన్ ప్రసన్న



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయ కర్త పెద్దలు వై.వి.సుబ్బా రెడ్డి ని విజయనగరం జిల్లా పెద్దలు అంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీభద్రస్వామి ముఖ్య శాసన సభ్యులు శాసన మండలి సభ్యులు తో కలిసి మర్యాద పూర్వక కలయిక.ఏ.పి.టిడ్కో ఛైర్మన్. జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా నేడు విజయవాడలో వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ పెద్దలు,టి.టి.డి ఛైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి ని అంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ విజయనగరం శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి,గజపతినగరం శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య విజయనగరం శాసన మండలి సభ్యులు రఘు రాజు డాక్టర్ సురేష్ బాబు తో కలిసి పలు పార్టీ నిర్దేశించిన అంశాలపై కూలంకషంగా చర్చించడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): శాసనమండలి ఎన్నికలు సక్రమంగా నిర్వహించుటకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు కోరారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 24 పోలింగు కేంద్రాలు ఏర్పాటుచేసామని, గతంలో కంటే ఓటర్లు పెరిగినందున పోలింగు స్టేషన్ల సంఖ్యను పెంచడం జరిగిందని తెలిపారు. పోలింగు స్టేషన్లలో నాలుగు కేంద్రాల పేర్లు మాత్రమే మార్పుచేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 13వ తేదీ వరకు ధరఖాస్తుచేసుకున్న ఓటర్ల ధరఖాస్తులను పరిశీలించి, సప్లిమెంటరీ లిస్టు జారీచేయడం జరుగుతుందన్నారు. ఓటరు లిస్టులో చేర్పులు, ఫిర్యాదుల మేరకు డూప్లికేట్ మరియు అనర్హుల తొలగింపు జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ద్వారపూడి శ్రీనివాస్, బాస్కరరావు, వెంకటనాయుడు, రెడ్డి వేణు, ఎం .బాపూజీనాయుడు, ఆర్. లోవరాజు, హెచ్ - సెక్షను సూపరింటెండెంటు డి.రవి యితర సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించే నిమిత్తం జిల్లాలో హ్యాండ్లూమ్ ఎక్స్‌పో-2023 చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): చేనేత కార్మికులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించే నిమిత్తం జిల్లాలో హ్యాండ్లూమ్ ఎక్స్‌పో-2023 చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాకినాడ దేవాలయం వీధి శ్రీ పైడా చలమయ్య శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టరు సందర్శించి వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శు క్లా మాట్లాడుతూ జిల్లాలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ ఎక్స్‌పో-2023 చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు ఈ వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయని కలెక్టరు తెలిపారు. రాయలసీమ మొదలుకొని ఉత్తర కోస్తా వరకు 14 జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రం వరంగల్ కు చెందిన వస్త్రాలతో 30 స్టాల్స్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి నాణ్యతతో కూడిన మంగళగిరి, చీరాల, శ్రీకాళహస్తి కళాంకారి ఇతర రకరకాల చేనేత వస్త్రాలను ప్రదర్శించడం జరిగిందని ఆమె తెలిపారు. వచ్చే నెలలో చేనేత కార్మికులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించే నిమిత్తంబీ ఉప్పాడ, పెద్దాపురం, కోనసీమ కాటన్ వస్త్రాలు అమ్మకాలు పెంచే విధంగా చేనేత వస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రానున్న నెలలో 14 రోజులు పాటు వస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం జిల్లాలో తాడిపత్రి, ప్రత్తిపాడు, ఉప్పాడలో మూడు చేనేత క్లస్టర్లు మంజూరు చేయడం జరిగిందని, ఈ చేనేత క్లస్టర్ లో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలతో ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా కొత్త మోడల్ వస్త్రాలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ చేనేత వస్త్ర ప్రదర్శనను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా కోరారు.

ఉగాది పండుగను పురస్కరించుకుని ముందుగా కాకినాడలో చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చేనేత, జౌళి శాఖ ఏడీ పెద్దిరాజు తెలిపారు. ఈ ప్రదర్శనలో కేవలం ఉత్పత్తిదారులకు మాత్రమే స్టాల్స్ కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్ర మంలో చేనేత, జౌళి శాఖ రాజమహేం ద్రవరం డీడీ బి.ధనుంజయ్ రావు, ఇత ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న శ్రీదేవి శోభన్ బాబు చిత్ర బృందం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారిని శ్రీదేవి శోభన్ బాబు చిత్ర హీరో హీరోయిన్లు, సంతోష్ శోభన్ , గౌరీ కిషన్ ,చిత్ర దర్శకుడు ప్రశాంత్ కుమార్ దిమిల మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన చిత్ర బృందానికి ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, వైసీపీ నేత దాడి జైవీర్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి చిత్ర బృందం ప్రత్యేక పూజల్ను చేశారు. అనంతరం ఆలయ బేడ మండపంలో అర్చకులువేదమంత్రాలుతో హీరో, హీరోయిన్ ,దర్శకులకు అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు. హీరో సంతోష్ హీరోయిన్ గౌరీ కిషన్ దర్శకుడు ప్రశాంత్ కుమారులను, ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, వైసీపీ నేత జైవీర్ తో శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చిత్రాన్ని గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుస్మిత కొణిదెల నిర్మించారని, శివరాత్రి పర్వదినాన తమ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. చిత్రాన్ని అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో నిర్మించడమే కాకుండా, తమ చిత్రంలో శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని తెలిపారు. హీరో హీరోయిన్లు సంతోష్ గౌరీ కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ థియేటర్ కు వచ్చి చిత్రాన్ని ఆదరించి తమ ఆశీర్వాదాలన్ను అందజేయాలని ప్రేక్షకులను కోరారు. బుద్ధ తరుణ్ చిత్ర యూనిట్ ను ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను ప్రోత్సహించేందుకు

# "ఇన్స్పైర్ అనకాపల్లి"



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు "ఇన్స్పైర్ అనకాపల్లి" అనే వెబ్ సైట్ ను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. జిల్లాలో అంకితభావంతో పని చేస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు ఉద్యోగులందరినీ మరింత మెరుగ్గా పనిచేసేలా ప్రోత్సహాన్ని ఇచ్చేందుకు ఒక ఉద్యోగి విజయ గాధను ఈ వెబ్ సైట్ లో పొందుపరుస్తారని చెప్పారు. స్ఫూర్తిదాయకమైన కథనాలు inspireanakapalli.com లో పొందుపరచబడతాయన్నారు. ఈ వెబ్ సైట్ ను అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులను గురించి అందరూ తెలుసుకోవడం వారికి గుర్తింపు తెచ్చిన ప్రభుత్వ సేవలు గూర్చి విస్తృతంగా తెలియజేయడం జరుగుతుందన్నారు.

# వెను వెంటనే ఫిర్యాదుల పరిష్కారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమం లోవచ్చిన పిర్యాదు లు ఎప్పటికప్పుడు పరిస్కారం చేపడుతున్నామని ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐ పి ఎస్ అన్నారు. జిల్లా కార్యాలయం లో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా యస్.పి కార్యాలయానికి జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవించు కున్నారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐ.పి.యస్ ప్రజల సమస్యలను సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు వివరాలు తెలుసుకొని సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా తక్షణమే సమాచారం తెలిపి ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్ , ఎస్.బి. ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డీసీ ఆర్ బి ఇన్స్పెక్టర్ ప్రభాకర్, డీసీ ఆర్ బి సబ్-ఇన్స్పెక్టర్ దినకర్ పాల్గొన్నారు.

# గృహ సారధులతో ఎమ్మెల్యే అదీప్ సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79వ వార్డు సచివాలయం కు నూతనంగా ఎన్నిక కాబడిన గృహ సారధులతో ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదిప్ రాజు సోమవారం లంకలపాలెంలో వార్డు ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు సుందరపు అప్పారావు,వార్డ్ సచివాలయం కన్వినర్స్ యలమర్తి వెంకటరావు , కాతపార్వతి , వార్డ్ యూత్ ప్రెసిడెంట్ కర్రి నరసింగరావు , కర్రి అప్పారావు , కాత నూకేశ్వరావు , సిమ్మ దేముడు , చౌడువాడ నరసింగ రావు , నరసింగరావు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందనకు 330 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్పందన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, ఎస్సీ,బిసీ కార్పొరేషన్ ఈడిలు డివిఎస్ సునీత, ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 330 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం కింద ఆరుగురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్..

సోమవారం ఉదయం కాకినాడ స్పందన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులు నలుగురికి జూనియర్ సహాయకులుగాను, ఇద్దరికి ఆఫీస్ సబార్డినేట్లగాను మొత్తం ఆరుగురికి జిల్లా కలెక్టరు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఖాళీల సంఖ్య, రోస్టర్ అనుసరించి ఈ ఉద్యోగ పత్రాలను అందజేశినట్టు కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. కార్యక్రమంలో జేసీ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వివేకానందరెడ్డి హత్యోదంతం పుస్తకం ఆవిష్కరణ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గార ఆదేశాలు మేరకు నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు మంగళవారం ఎంవిపి కార్యాలయంలో వివేకానంద రెడ్డి హత్యోదంతం పుస్తకం మరియు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ జగనాసుర రక్తచరిత్ర బహిరంగమైనదని వివేకానంద రెడ్డి క్రూర హత్య కేసులో సూత్రధారులు, నిందితులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా వారికి శిక్ష పడకపోతే నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారన్నారు, ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ ఉండదన్నారు. అందుకే హత్య కేసులో జాప్యం లేకుండా సీబీఐ కోర్టు బోనులో నిలబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయిలాడ వెంకటేష్ జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత జిల్లా పార్టీ కార్యదర్శి జాన్, జిల్లా ఐటిడిపి ప్రెసిడెంట్ నరేష్ జిల్లా పార్టీ మహిళా కార్యదర్శి సౌజన్య, జిల్లా పార్టీ కార్యదర్శి శెట్టి మోహన్ దాస్, జిల్లా పార్టీ కార్యదర్శి పోలిశెట్టి అప్పన్న, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి, నియోజకవర్గ బి సి సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవి కుమార్, 26వ వార్డు ప్రెసిడెంట్ కిషోర్ కుమార్, 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణారావు సెక్రటరీ ముక్కి రామకృష్ణ, 43వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, రమణ, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కళ్ళ పైడికొండ, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీను, సెక్రటరీ రాజు, ఏడుకొండలు, 55వ వార్డు దేవి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీపై నిప్పులు చెరిగిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీ పై జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి మరోసారి ధ్వజమెత్తారు. బీసీలను అన్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో బీసీలకు ఎటువంటి లాభం లేదని అన్నారు. దేశంలో సగానికిపైగా ఉన్న బీసీ వర్గాలకు కేంద్రం కనీసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయకపోవడం దారుణమని దుండ్ర కుమారస్వామి ఆపేక్షించారు. సుప్రీంకోర్టు, మండల్ కమిషన్ చెప్పినా కుల గణన చేయకుండా కాలయాపన చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. మెజారిటీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా పాలన సాగడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని.. కానీ బీజేపీ ప్రభుత్వ తీరు మాత్రం అలాగే ఉందని అన్నారు దుండ్ర కుమారస్వామి. ఇక ఓబీసీ 'నాన్ క్రిమిలేయర్' ఆదాయ పరిమితిని పెంచకపోవడం అన్యాయమని అన్నారు.

మోదీ ప్రభుత్వం బీసీలకు చేసిన మేలంటూ ఏమీ లేదని.. 45 లక్షల వేల కోట్ల ఆర్థిక బడ్జెట్లో 2 వేల కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని దుండ్ర కుమారస్వామి అన్నారు. జాతీయ బీసీ కమిషన్ కు వైస్ చైర్మన్, సభ్యులను నియమించకపోవడం వెనుక కారణాలేమిటో ఆ దేవుడికే తెలియాలని అన్నారు. కేవలం చైర్మన్ ఒక్కడిని నియమించి అన్ని పనులు చక్కబెట్టాలని అనుకోవడం కుదరదని అన్నారు. జాతీయ బీసీ కమిషన్ బీసీలకు ఏమాత్రం ఉపయోగపడని సంస్థగా మారిందని ఆయన తెలిపారు. జనాభా గణనలో కులగణన చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు కనీసం ఊసెత్తడం లేదు. దేశంలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, బీసీ రిజర్వేషన్లు గల్లంతు అయ్యే ప్రమాదం ఉందన్నారు దుండ్ర కుమారస్వామి.

కేంద్రం డీఓపీటీ నిబంధనలు, జాతీయ బీసీ కమీషన్ సూచనలను పట్టించుకోకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం కూడా కరెక్ట్ నిర్ణయం కాదని దుండ్ర కుమారస్వామి అభిప్రాయపడ్డారు. ఓబీసీ పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులను అమలు చేసి ఉండి ఉంటే బాగుండేదని అన్నారు. ఎన్సీబీసీ సిఫార్సులే చేయలేదని.. భవిష్యత్తులో బీసీలకు తీరని నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. దేశంలో 56 శాతం జనాభా కలిగిన ఓబీసీ సమస్యలను, వారి కనీస అవసరాలను కేంద్ర ప్రభుత్వం తీర్చలేకపోతోందని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని బీసీల రిజర్వేషన్ల కోసం సంపన్నశ్రేణి నిబంధనలను అమలు చేస్తూ ఉండడం సరైన పద్ధతి కాదని అన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా బీసీ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చడంలో ముందడుగు పడటం లేదని తెలిపారు. బీసీ కులాల జనాభా లెక్కలు లేకపోవడంతో రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇప్పటికే జనగణనలో కుల ప్రాతిపదికన వివరాలు సేకరించాలంటూ అన్ని రాష్ట్రాల్లోనూ చర్చ జరుగుతోందన్నారు. ఏపీ, తెలంగాణ, బిహార్, మహారాష్ట్ర, తమిళనాడు ప్రభుత్వాలు ఈ మేరకు అసెంబ్లీల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కులగణన దేశవ్యాప్తంగా బీసీలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఉన్నత న్యాయస్థానం బీసీల లెక్కలు తేల్చాలని అదేశించినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని దుండ్ర కుమారస్వామి ఆరోపించారు.

# ఘనంగా విద్యాగణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బీసీ రోడ్డు దయాల్ నగర్ బజాజ్ షోరూం ఎదురుగా ఉన్న విద్యాగణపతి ఆలయ 11 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జీవీఎంసీ 74 వ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని గణపతి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ మనం ఏ కార్యక్రమం చేబెట్టిన ముందుగా గణపతి స్వామివారిని పూజించుకుంటామన్నారు. ఇక్కడ గతంలో 2012లో లెజెండ్ స్కూల్ స్థాపనలో ఈ గణపతి విగ్రహం బయటపడిందని తెలిపారు. స్కూల్ ఆవరణలో గణపతి విగ్రహం బయటపడడంతో విద్యాగణపతిగా ఇక్కడ ప్రతిష్టించడం జరిగిందని అప్పటినుండి నేటివరకు స్వామివారికి నిత్యపూజ కార్యక్రమాలు, ప్రతి బుధవారం పంచామృతభిషేకాలు అలాగే ప్రతి వార్షికోత్సవానికి కుంకుమపూజలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. గణపతి స్వామివారి ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తిప్పల ఏమిలి జ్వాల, 74 వ వార్డు ముఖ్యనాయకులు ఎన్ వై నాయుడు, దుర్గారావు, నాయుడు, గోరుసు రామలక్ష్మి, ఓమ్మి ఈశ్వరి, దల్లి పైడికొండ.అనపర్తి త్రినాథ్, గంధం సాయి, ఆటో శివ, కోరద రామకృష్ణ, ఆళ్ల రామకృష్ణ, మండల గోవిందా, సీతారాం, నర్సీపట్నం నాయుడు, కోట నాయుడు, మాస్టర్ రవి, మెటీరియల్ గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం ఇ-క్రాప్, ఇ- కెవైసీ నమోదు చేయించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శతశాతం ఇ-క్రాప్, ఇ-కెవైసీ నమోదు చేయించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులతో మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన వన, పశు సంవత్సర్ధక, మత్స్య శాఖ లలో అమలవుచున్న పధకాల పురోగతిని కలెక్టరు సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇ కెవైసీ చేయించుటకు నెట్వర్క్ లేని ప్రాంతాలపై దృష్టి సారించి, వారిని మైదాన ప్రాంతానికి తీసుకొనివచ్చి కెవైసీ పూర్తిచేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు ప్రతిరైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి, లక్ష్యాలు సమీక్షించాలని తెలిపారు. నూరు శాతం ఇ-క్రాప్, ఇ- కెవైసీ నమోదు చేయించాలని లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రబీ పంటకు సంబంధించి ఇ-పంట నమోదు పూర్తిచేయాలని, వి.ఆర్.ఒ., వి.ఎ.ఎ.లచే ఆధరైజేషన్ చేయించాలన్నారు.

జిల్లాకు 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం కాగా ఇప్పటికే 2.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయ్యటం జరిగిందని, మరో ముప్పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. జిల్లాలో మొదటి విడతగా రైతుభరోసా కేంద్రాలలో ఏర్పాటుచేస్తున్న 142 కస్టమర్ హైరింగ్ సెంటర్లకు అవసరమగు పరికరాలు అందించాలన్నారు. మత్స్యశాఖకు సంబంధించి లక్ష్యం 68 యూనిట్లకు వెంటనే రుణం మంజూరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.యస్.ఎన్ రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 11వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** 11 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిలభారత వ్యవసాయ, గ్రామీణ, కార్మిక సంఘం(అయర్ల) జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సంఘం పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలకేంద్రంలో ప్రధాన రహదారి గుండా వెళ్తూ ప్రచారకార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 15-20 తేదీలలో పాట్నా- బీహార్ లో జరిగబోయే ఈ జాతీయ మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గిరిజన, హరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, లౌకిక వ్యవస్థను , రాజ్యాంగాన్ని , ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ పాలకొండ మండల కార్యదర్శి బెజ్జవరపు వెంకటరమణ, గంట.చిన్నారావు, భారతి, ప్రమీల, మెల్లిక. చిన్నారావు, ఊర్లక. విజయకుమారి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిబ్రవరి 13 న జిల్లా ఎస్పీ గౌతమి శాలి ., "స్పందన"కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారంచూపి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

స్పందనకు వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా ఆస్థి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ సూచించారు

# కర్వ్‌డ్ స్క్రీన్ 108ఎంపి కెమెరాతో ఒప్పోరెనో8 టీ 5జి

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో, నేడు భారతదేశంలో రెనో8 టి 5జిని రూ.29,999 ధరలో విడుదల చేసింది. ఆర్ అండ్ డి మరియు AStepAbove వినియోగదారు అనుభవాన్ని అందించే స్మార్ట్‌ఫోన్‌ను ఉత్పత్తి చేసేందుకు సాంకేతిక ఆవిష్కరణలకు బ్రాండ్తన నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. రెనో8 టితో, ఒప్పోవినియోగదారులకు ప్రీమియం రెనో అనుభవాన్ని సృష్టించేందుకు డిజైన్, డిస్ప్లే, కెమెరా, పనితీరు మరియు బ్యాటరీలో స్వదేశీ సాంకేతికతలతో స్మార్ట్‌ఫోన్ హార్డ్‌వేర్‌ను మెరుగుపరిచింది.

ఒప్పోగ్లోతో మైక్రో కర్వ్‌డ్ డిజైన్ రెనో8 టి 5జి ఒక సౌకర్యవంతమైన ఇన్-హ్యాండ్ అనుభూతితో సౌందర్యాన్ని బ్యాలెన్స్ చేసే కర్వ్‌డ్ డిజైన్‌ను ప్రదర్శిస్తుంది. సౌకర్యవంతమైన గ్రిప్‌ను అందించేందుకు స్క్రీన్ కచ్చితమైన 56-డిగ్రీల వంపు మరియు 1.9 మి.మీ. ఆర్క్ ఎత్తును కలిగి ఉంది.

స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లో సరికొత్తగాబ్యాక్ ప్యానెల్‌ను ఉండగా, ఇది గుండ్రని వంపుతో, డెకొరేటివ్ స్ట్రిప్‌లో కొద్దిగా పెరిగినట్లు ఉండే డ్యూయల్-కెమెరా మాడ్యూల్‌ను వర్టికల్‌గా అలైన్ చేస్తుంది.

సన్‌రైజ్ గోల్డ్ మరియు మిడ్‌నైట్ బ్లాక్ అనే రెండు ఫినిషింగ్‌లలో లభించే ఈ పరికరం-దాని ఫింగర్‌ప్రింట్ ప్రూఫ్ బ్యాక్ కవర్‌పై మెరిసే క్రిస్టల్ ఎఫెక్ట్ కోసం ఒప్పోగ్లో ప్రాసెస్‌ని ఉపయోగించుకుంటుంది.

# ప్రతీ రోజు సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి మేలు

## డాక్టర్ కృష్ణ మోహన్



**శ్రీకాకుళం:** ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం ద్వారా శారీరక వ్యాయామం అవుతుందని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిసిసిబి కాలనీ ఆరోగ్య అధికారి డాక్టర్ జె కృష్ణమోహన్ చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీ లో భాగంగా మంగళవారం శ్రీకాకుళం మున్సిపల్ పట్టణ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మేళాలు ప్రతి నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రతీ రోజు సైకిల్ తొక్కడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంటాయన్నారు. క్యాన్సర్ వ్యాధి, గుండె జబ్బులు రాకుండా వ్యాయామం నియంత్రిస్తుందని, ప్రతి ఒక్కరూ కూడా వ్యాయామం చేయాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆ పరిధిలో ఉన్న ప్రజలు పాల్గొన్నారు.

# శరీరంలో దీని స్థాయిలు ఎక్కువైతే కోమాలోకి వెళ్తారు జాగ్రత్త..



మనం రోజూ తీసుకునే ఆహారం, డ్రింక్స్‌లో ఎన్నో టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలు ఉంటూ ఉంటాయి. ఇవి మన శరీరంలోని అవయవాలల్లో పేరుకుని ఉంటాయి. చాలా వరకు వ్యర్థ పదార్థాలు, టాక్సిన్స్ చెమట, యూరిన్ రూపం బయటకు వచ్చేస్తాయి. కొన్ని మాత్రం.. వివిధ అవయవాలలో స్టోర్ అయ్యి, నెమ్మదిగా వాటిని దెబ్బతీయడం ప్రారంభిస్తాయి. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్, యూరిక్ యాసిడ్, యూరియా వంటి టాక్సిన్స్ శరీరంలో పేరుకుపోయి ఆరోగ్యానికి హాని చేస్తాయి. అటువంటి.. విషపూరిత మూలకాలలో అమోనియా ఒకటి, దీన్ని NH3 అని కూడా అంటారు. మన శరీరలంలో అమోనియా స్థాయిలు ఎక్కువైతే.. గందరగోళం, మానసిక కల్లోలం, మూర్ఛ, వాంతులు, చికాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని స్థాయిలు ఇంకా ఎక్కువైతే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. లివర్, కిడ్నీలు, మెదడు పనితీరును దెబ్బతీస్తుంది. అమోనియా స్థాయిలు తీవ్ర స్థాయికి చేరుకుంటే.. ప్రాణానికే ప్రమాదం. లివర్ సమస్యలతో బాధపడే వారికి.. సాధారణ వ్యక్తులతో పోలిస్తే రక్తంలో అమోనియా స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. వీళ్ల ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటే.. రక్తంలో అమోనియా స్థాయిలు పెరిగే అవకాశం ఉంది.

**చీజ్..** చీజ్‌ను చాలా మంది ఇష్టంగా తింటూ ఉంటారు. పిజ్జా, బర్గర్‌లో ఎక్స్‌ట్రా చీజ్ వేయించుకుని మరీ ఎంజాయ్ చేస్తూ ఉంటాం. అయితే, యమ్మీ.. యమ్మీ చీజ్‌లో అమోనియా కూడా ఎక్కువగా ఉంటుందంట. . రీసెర్చ్‌గేట్ నివేదికల ప్రకారం, చీజ్‌లో అమోనియా పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల చీజ్‌లో 0.138 గ్రాముల అమోనియా ఉంటుంది. మన శరీరంలో అమోనియా స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. చీజ్ తినడం తగ్గించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా, లివర్ సమస్యతో బాధపడేవారు చీజ్‌కు దూరంగా ఉండటమే మంచిదని అంటున్నారు.

**ఉల్లిపాయ..** దాదాపు అన్ని వంటల్లోనూ ఉల్లి పాయ ఉండాల్సిందే. కూర, పప్పు, చారు ప్రతి దాంట్లో వేస్తాం మరి. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. ఉల్లిపాయ మన ఆహా రంలో తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢమవుతాయి. శ్వాస ఇబ్బందులు తొలగుతాయి. తలనొప్పి, హైపర్‌టెన్షన్, నోటిపూత.. వంటి అనేక అనారోగ్యాలకు ఉల్లిపాయ చెక్ పెడుతుంది. ఉల్లిపాయలో అమెనియా కంటెంట్ కూడా కాస్త ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. 100 గ్రాముల ఉల్లిపాయలో 0.027 గ్రాముల అమోనియా ఉంటుంది.

**పీనట్ బటర్..** పీనట్ బటల్ పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. దీనిలో పీనట్ బటర్‌లో కాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్, విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ ఎ, ప్రొటీన్, ఫైబర్, మోనో అన్ సాట్యురేటెడ్ ఫ్యాట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పీనట్ బటర్‌లో అమోనియా కూడా ఉంటుంది, 100 గ్రాముల పీనట్ బటర్‌లో 0.049 గ్రాముల అమోనియా ఉంటుంది. దీన్ని లిమిట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ముప్పు ఉండదు.

**బంగాళాదుంప చిప్స్..** బంగాళాదుంప చిప్స్‌లోనూ అమోనియా ఉంటుంది, 100 గ్రాముల చిప్స్‌లో 0.024 గ్రాముల అమ్మోనియా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిలో సోడియం, సంతృప్త కొవ్వు కూడా అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి.

**వీటిలోనూ ఉంటుంది..** మయోనైస్, కెచప్, జెలటిన్‌లోనూ అమోనియా ఉంటుంది. మీటిని మితంగా తీసుకుంటే ఎలాంటి హానీ ఉండదని చెబుతున్నారు.

# మిల్లెట్స్ ఇలా తింటే చాలా మంచిది



మిల్లేట్స్.. కొన్ని రోజుల క్రితం వరకూ వీటిని సాధారణ ధాన్యాల్లానే చూసేవారు. కానీ, ఇప్పుడు హెల్త్‌ని కాపాడే గుళికల్లా చూస్తున్నారు. వీటిని తినడం వల్ల ఎన్నోబెనిపిట్స్ ఉన్నాయి. రోజురోజుకి వీటి గురించి పెరిగిన అవగాహన వల్ల నేడు వీటిని ఎక్కువగా వాడుతున్నారు. పురాతన కాలం నాటి ఈ మిల్లెట్స్ అనారోగ్యానికి కారణమయ్యే రోగాలను దూరం చేసే బుల్లెట్స్‌లా మారాయి.

**పోషకాలు..** మిల్లేట్స్‌ని చాలా రోజులుగా వాడుతున్నారు. కానీ, ఈ మధ్యకాలంలో వీటి వినియోగం ఎక్కువగా మారింది. ఇవి వేరే పంటల కంటే ఎక్కువగా పెరుగుతాయి. కారణం వీటికి మిగతా పంటల్లా ఎక్కువగా నీరు, వాతావరణ మార్పులు వంటివి ఎలాంటి సమస్యలు ఉండవు. మిల్లెట్స్ గడ్డి కుటుంబానికి చెందినవి.

మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉండడంతో పాటు గ్లూటెన్ ఫ్రీ ఫుడ్‌గా ఇది పాపులర్. ఇందులో పిండి పదార్థాలు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. గ్లూటెన్ రహిత శాకాహారి ధాన్యంగా వీటిని చెప్పొచ్చు. ఇందులో ఫాస్పరస్, కాల్షియం కూడా ఎక్కువగా ఉంటాయి.

**మిల్లెట్స్ రకాలు..** మిల్లెట్స్ సాధారణంగా రెండు వర్గాలుగా ఉంటాయి. పెద్ద ధాన్యాలు, చిన్న ధాన్యాలు.. రాగి, జొన్న, బజ్రా ఇలాంటివి సాధారణ ధాన్యాలు.

మిల్లెట్స్ చాలా హెల్దీ.. అసలు వీటిని ఎందుకు మనం తినాలి. వీటి వల్ల లాభాలు ఏంటి.. వీటి గురించి చాలా మందికి తెలియదు. మిల్లెట్లని పోషకాల గురించి తెలిస్తే కచ్చితంగా ఇప్పటివరకూ ఎందుకు వీటిని తీసుకోలేదని బాధపడతారు.

**కండరాల పనితీరుకు..** కాల్షియం ఎక్కువగా ఉన్న మిల్లెట్స్ కండరాల పనితీరుని మెరుగ్గా చేస్తుంది. ఇందులో ఫెరులిక్ యాసిడ్, కాటెచిన్స్ వంటి ఫైటోన్యూట్రియెంట్స్ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా యాంటీ ఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. గాయాలు తొందరగా నయమవుతాయి.

**షుగర్ పేషెంట్స్‌కి..** అదే విధంగా.. ఈ గింజలు షుగర్ పేషెంట్స్‌కి చాలా మంచిది. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గడమే కాదు. రక్తంలో చక్కెర తగ్గుతుంది. అదే విధంగా వీటిని తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఉంటుంది.

**డైట్‌లో ఎలా చేర్చుకోవాలి..** మిల్లెట్స్ ఆరోగ్యానికి మంచివి. కానీ, వీటిని తీసుకునే పద్ధతి కూడా తెలిసి ఉండాలి.

**అతిగా వద్దు..** మంచివి కదా అని ఎక్కువగా తినొద్దు. ఎందుకంటే వీటిలో ఎక్కువగా పీచు పదార్థం ఉంటుంది. కానీ, బియ్యం, గోధుమలానే ఇందులోని కేలరీలు ఉంటాయి. అందుకే మీరు తినే పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యం.

**పాలిష్ చేయని..** ఎప్పుడు కూడా పాలిష్ చేయని మిల్లెట్స్ తినడం మంచిదని గుర్తుపెట్టుకోండి. సేంద్రియ పద్ధతిలో పండించనవి పాలిష్ చేయని మిల్లెట్స్ అనుకోవచ్చు. మార్కెట్లో చాలా వరకూ ప్రాసెస్ చేసి, పాలిష్ చేసిన మిల్లెట్స్‌ని అమ్ముతుంటారు. ఇందులో పోషకాలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు ఎప్పుడైనా సరే మిల్లెట్స్‌ని సేంద్రియ మార్కెట్స్‌లో కొనడం మంచిది.

**నానబెట్టిన తర్వాతే..** అదే విధంగా ఎప్పుడైనా సరే వాటిని కడిగి నానబెట్టిన తర్వాతే తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇది సూక్ష్మ పోషకాల జీవలభ్యతను అందిస్తుంది. ఇందులో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీర్ణ సమస్యలు కూడా రావు.

**థైరాయిడ్ లెవల్స్ చెక్ చేయడం..** మిల్లెట్స్ గోయిట్రోజెనిక్, అంటే ఇవి థైరాయిడ్ హార్మోన్ పనితీరుకు ఇబ్బంది కలిగిస్తాయి. హైపో థైరాయిడిజంతో బాధపడుతుంటే వీటికి దూరంగా ఉండడమే మంచిది.

**జీర్ణ సమస్యలు.** బలహీనమైన, సున్నితమైన జీర్ణక్రియ ఉన్న వారు మిల్లెట్స్‌ని ఎక్కువగా తీసుకోవద్దు. ఇవి జీర్ణ ప్రక్రియను నెమ్మదిస్తాయి. ఇబ్బంది కలిగేలా చేస్తాయి.

**ఎలా తినాలి..** పుట్టిన 6 నెలల తర్వాత పిల్లలకి వీటిని పొడి చేసి తక్కువ పరిమాణంలో ఇవ్వొచ్చు. 10 నెలల తర్వాత మిల్లెట్ ఖీర్, గంజిలా చేసి తాగించొచ్చు. అయితే, అన్ని మిల్లెట్స్ కలిపి కాకుండా ఒక్కో మిల్లెట్ మాత్రమే ఇవ్వాలని గుర్తుపెట్టుకోండి.

అదే విధంగా.. వీటిని భిన్న పద్ధతుల్లో తయారు చేసి తినొచ్చు. పాప్‌కార్న్, మోమోస్, నూడుల్స్ ఇలా వీటితో తయార చేసుకుని తినొచ్చు.

**18 నుంచి 50 ఏళ్ళ వరకూ..** అదే విధంగా 18 నుంచి 50 సంవత్సరాలు ఉన్నవారిలో సహజీవన ఆహార కలయికగా వీటిని తీసుకోవచ్చు. ఉల్లిపాయలు, నెయ్యితో కలిపి ప్రీబయోటిక్ ఫుడ్‌గా తీసుకోవచ్చు. వీటి వల్ల క్యాన్సర్, ఊబకాయం వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.

**50 ఏళ్ళు పైబడిన వారికి..** అదే విధంగా, వయసు 50 సంవత్సరాలు దాటాక చిన్న మిల్లెట్స్, తేలిగ్గా జీర్ణమయ్యేవాటిని తీసుకోవచ్చు. బజ్రాలో కెరోటినాయిడ్స్, ఐరన్ ఎక్కువగా ఉండడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**డాక్టర్‌ని సంప్రదించాకే..** అయితే, ఎంత ఆరోగ్యకమైన సరే... మిల్లెట్స్‌ని మీరు తీసుకునే ముందు మీ ఆరోగ్యానికి గురించి డాక్టర్ గురించి తెలిపి అన్ని విషయాలు మాట్లాడాకే.. ఎంత పరిమాణంలో తీసుకోవాలి. ఎలా తీసుకోవాలనేది చర్చించాకే తినాలని గుర్తుపెట్టుకోండి.

# సిరి ధాన్యాలు కొర్రలతో ఆరోగ్య ప్రయోజనాలు ఇంతింత కాదయా!



ప్రస్తుతం భారతదేశం ఊబకాయంతో బాధపడుతుంది. రోజురోజుకీ ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆహారంలో కార్బోహైడ్రేట్లను తగ్గించాలని చాలామంది డైటీషియన్లు చెబుతున్నారు. ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీ వంటి వారే ఆహారంలో చిరుధాన్యాలను తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందటమే కాకుండా రోగ కారకాలు కూడా తొలగిపోతాయని, ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాలు దోహదం చేస్తాయని చెబుతున్నారు.

**ఆహారంలో భాగంగా సిరి ధాన్యాలు.. ఆరోగ్యానికి వరాలు:** అద్భుతమైన సహజ ఆహార ధాన్యాలుగా చెప్పబడే ప్రకృతి ప్రసాదించిన చిరుధాన్యాలు.. నిజంగా చెప్పాలంటే మన ఆరోగ్యానికి సిరి ధాన్యాలు. వీటితో బరువు తగ్గడమే కాకుండా మనిషి శరీరానికి కావలసిన ప్రోటీన్లు, పోషకాలు, పిండి పదార్థాలు, పీచు పదార్థాలు సమానంగా అందుతాయి.

మనం తీసుకునే అన్నంలో కార్బోహైడ్రేడ్లు ఎక్కువగా ఉండి అవి బరువు పెరగడానికి దోహదం చేస్తాయి. వ్యాయామం లేకపోవడంతో పాటు, పెరుగుతున్న పని వత్తిడి, మారుతున్న జీవనశైలి కారణాలతో మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. అందుకే అన్నానికి బదులు సిరిధాన్యాలను తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

**కొర్రలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు:** ముఖ్యంగా సిరి ధాన్యాల గురించి చెప్పుకుంటే కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, అండ్రు కొర్రలు, రాగులు ముఖ్యమైనవి. ఇక కొర్రల విషయానికి వస్తే కొర్రలలో పసుపు, ఎరుపు, తెలుపు, నలుపు రంగులు ఉంటాయి. నలుపు, తెలుపు రంగులు ఉన్న కొర్రలు శ్రేష్టమైనవిగా చెబుతూ ఉంటారు. కొర్రలను మనం నిత్యం ఆహారంగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా కొర్రల వల్ల నరాల శక్తి పెరుగుతుంది. మానసిక దృఢత్వం కలుగుతుంది. ఆర్థరైటిస్ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**కొర్రలతో ఈ సమస్యలకూ చెక్:** పార్కిన్సన్, మూర్ఛ వంటి రోగాల నుండి విముక్తి కలుగుతుంది. కొర్రలు మన శరీరంలో రక్తాన్ని వృద్ధి చేయడానికి చక్కగా దోహదం చేస్తాయి. జీర్ణశక్తిని పెంచి మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొర్రలు ఎముకల పట్టుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి. నడుం నొప్పితో బాధపడే వారు కొర్రలు తిన్నట్లయితే నడుము నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. నడుము బలపడుతుంది.

**అతిగా కొర్రలు తింటే జరిగేదిదే ..** అయితే కొర్రలను అతిగా తినడం వాతాన్ని పెంచుతుంది. కొర్రలు విపరీతంగా శరీరంలో వేడిని పెంచుతాయి. అందుకే కొర్రలను తినే విషయంలో జాగ్రత్త వహించాలి. మధుమేహం ఉన్నవారికి కూడా కొర్ర అన్నం ఎంతగానో ఉపయోగపడుతుంది. మధుమేహం తగ్గించడానికి కొర్రలు అన్నంగా వండుకుని తగినంత కూరలు కలుపుకొని, అలాగే మజ్జిగతోనూ తింటే మంచిది.

కొర్రలు తినేవారిలో కఫ సంబంధమైన సమస్యలు, జ్వరాలు త్వరగా తగ్గుతాయి. శరీరానికి పుష్టిని ఇచ్చే కొర్రలు కలిగించే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిత్యం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.

# కార్డియో వ్యాయామంతో పొట్ట కొవ్వును ఎలా తగ్గించుకోవాలో మీకు తెలుసా?



బొడ్డు కొవ్వు చాలా మొండిది. ఎందుకంటే చాలా ఎన్ని రకాలుగా ప్రయత్నించినా దీన్ని కరిగిచుకోవడం చాలా కష్టం. అయితే, కార్డియో వ్యాయామాలు మరియు శక్తి శిక్షణల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రన్నింగ్, సైక్లింగ్ లేదా స్విమ్మింగ్ వంటి కార్డియో వ్యాయామాలు కేలరీలను బర్న్ చేయడం, హృదయ స్పందన రేటును పెంచడం మరియు ఇంధనం కోసం కొవ్వు వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి.

ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి రెగ్యులర్ కార్డియో వ్యాయామం చేస్తే బొడ్డు కొవ్వును కరిగించుకోవడంతో పాటు, మొత్తం శరీరంలోని కొవ్వును తగ్గించడానికి దారితీస్తుంది.

రన్నింగ్ లేదా వాకింగ్ రన్నింగ్ మరియు వాకింగ్ అనేది మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గొప్ప వ్యాయామం. మీరు పరిగెత్తినప్పుడు, మీ శరీరం ఇంధనం కోసం నిల్వ చేసిన కొవ్వును ఉపయోగిస్తుంది, ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది మరియు కాలక్రమేణా బొడ్డు కొవ్వును తగ్గిస్తుంది. అదనంగా, రన్నింగ్ మరియు వాకింగ్ పొత్తికడుపును టోన్ చేయడంలో సహాయపడుతుంది, ఇది మీకు స్లిమ్ గా అందంగా కనబడేలా అందమైన రూపాన్ని ఇస్తుంది.

సైక్లింగ్ మీరు ఆరుబయట సైక్లింగ్ చేస్తున్నా లేదా స్థిరమైన బైక్‌పై సైక్లింగ్ చేస్తున్నా, ఈ వ్యాయామం కేలరీలను బర్న్ చేయడానికి మరియు బొడ్డు కొవ్వును లక్ష్యంగా చేసుకోవడానికి గొప్ప మార్గం. రన్నింగ్‌తో పాటు, పొట్ట కొవ్వును లక్ష్యంగా చేసుకునే కార్డియో వ్యాయామం యొక్క మరొక గొప్ప రూపం సైక్లింగ్. ఇది నిల్వ చేసిన కొవ్వును ఇంధనంగా ఉపయోగిస్తుంది మరియు మీ బరువు తగ్గించే లక్ష్యాలను సాధించడంలో మీకు సహాయపడుతుంది. ఇది తక్కువ-ప్రభావవంతమైన వ్యాయామం, ఇది గాయం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

స్విమ్మింగ్ అనేది పూర్తి శరీర వ్యాయామం, ఇది నీటిని ప్రతిఘటనగా ఉపయోగిస్తుంది, ఉదర కండరాలతో సహా మీ అన్ని కండరాలకు పనిపెడుతుంది. మీరు వివిధ స్ట్రోక్స్ మరియు స్విమ్మింగ్ వైవిధ్యాలలో పాల్గొనవచ్చు, ఇది శరీరంలోని వివిధ కండరాల సమూహాలను లక్ష్యంగా చేసుకోవడంలో సహాయపడుతుంది. బటర్‌ఫ్లై స్ట్రోక్ కడుపుని టోన్ చేయడానికి ఉత్తమమైన ఈత కదలికలలో ఒకటి.

స్కిప్పింగ్ జంప్ రోప్ లేదా స్కిప్పింగ్ అనేది సులభమైన మరియు ప్రభావవంతమైన కార్డియో వ్యాయామం. ఇది కేలరీలను బర్న్ చేయడంలో మరియు బొడ్డు కొవ్వును లక్ష్యంగా చేసుకోవడంలో మీకు సహాయపడుతుంది. ఇది మీ ఉదర కండరాలను టోన్ చేయడమే కాకుండా మొత్తం శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది తక్కువ వ్యవధిలో అద్భుతమైన ఫలితాలను అందించగలదు.

స్టెప్పర్స్ (మెట్లు ఎక్కడం) స్టెప్పర్లు, చిన్న మెట్ల స్టెప్పర్లు లేదా స్టెప్ మెషీన్లు అని కూడా పిలుస్తారు, కేలరీలను బర్న్ చేయడానికి మరియు పొట్ట కొవ్వును తగ్గించడానికి ఒక గొప్ప సాధనం. వ్యాయామం మెట్లు ఎక్కే కదలికను అనుకరిస్తుంది. ఇది గ్లూట్స్, క్వాడ్‌లు మరియు దూడలతో సహా దిగువ శరీరం యొక్క కండరాలను నిమగ్నం చేస్తుంది. ఇది కోర్ కండరాలను నిమగ్నం చేయడంలో సహాయపడుతుంది, ఇది బొడ్డు కొవ్వు నష్టానికి దారితీస్తుంది.

హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ %ఎxxఐ% అనేది వ్యాయామం యొక్క ఒక రూపం, ఇది అధిక తీవ్రత కలిగిన వ్యాయామం. చిన్న విశ్రాంతి కాలాలు లేదా తక్కువ-తీవ్రత వ్యాయామం చేర్చండి. ఇది గరిష్ట కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. పొట్ట కొవ్వును తగ్గిస్తుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుంది, ఇది మరింత కేలరీలను బర్నింగ్ చేయడానికి మరియు నిల్వ చేసిన కొవ్వును ఇంధనంగా ఉపయోగించేందుకు దారితీస్తుంది.

స్ప్రింటింగ్ బొడ్డు కొవ్వు నష్టం కోసం ఉత్తమ కార్డియో స్ప్రింటింగ్. ట్రెడ్‌మిల్‌లో ఉన్నా లేదా బయట ఉన్నా, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి స్ప్రింట్లు గొప్ప మార్గం. బొడ్డు కొవ్వు కోసం ఈ కార్డియోకు ఎటువంటి పరికరాలు అవసరం లేదు మరియు ఎక్కడైనా చేయవచ్చు. స్ప్రింటింగ్ అనేది ఒక సాధారణ కార్డియో వ్యాయామం, ఇది అధిక మొత్తంలో కేలరీలను బర్న్ చేస్తుంది మరియు మొండి బొడ్డు కొవ్వును తొలగించాలని చూస్తున్నప్పుడు జాబితాలో అగ్రస్థానంలో ఉంటుంది. బయట పరుగెత్తేటప్పుడు, ల్యాప్‌ను స్ప్రింట్ చేసి, ఆపై ల్యాప్‌ను జాగ్ చేయడం మంచిది. మీరు ట్రెడ్‌మిల్‌పై స్ప్రింట్ చేస్తుంటే, 20-30 సెకన్ల పాటు స్ప్రింట్ చేసి, ఆపై బెల్ట్‌ని నెమ్మదించండి మరియు ఈ ప్రభావవంతమైన కార్డియో వ్యాయామం నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి పునరావృతం చేయడానికి ముందు ఒక నిమిషం లేదా అంతకంటే ఎక్కువ జాగ్ చేయండి.

బొడ్డు కొవ్వు తగ్గడానికి మీరు ఏ కార్డియో వ్యాయామం చేయాలి? బొడ్డు కొవ్వును తగ్గించడానికి కార్డియోలో చాలా ఎంపికలు ఉన్నందున, ఏమి ప్రయత్నించాలో గుర్తించడం గందర గోళంగా ఉంటుంది. బొడ్డు కొవ్వును కరిగించడానికి ఉత్తమమైనది కార్డి యోలో ఏ ఒక్కదాన్ని ఎంపిక చేసుకున్నా మంచిదే మరియు స్థిరంగా చేయడం చాలా ముఖ్యం. బొడ్డు కొవ్వు కోసం కార్డియో వ్యాయామాన్ని ఎంచుకు న్నప్పుడు, మీరు ఆ వ్యాయామం చేయడానికి ప్రేరేపించబడ్డారని మరియు మీరు దాని కోసం ఎదురు చూస్తున్నారని నిర్ధారించుకోండి. ఇప్పుడు మీకు ఈ సమాచారం అంతా తెలుసు కాబట్టి, ఇంటి జిమ్‌లో లేదా అవుట్‌డోర్‌లో పొట్ట కొవ్వును తగ్గించుకోవడానికి ఈ కార్డియో వ్యాయామాలు చేయాలని నిర్ధారించుకోండి. ఆరోగ్యకరమైన శరీరాన్ని నిర్మించడానికి బొడ్డు కొవ్వును వదిలించుకోవడం చాలా ముఖ్యం మరియు బొడ్డు కొవ్వు కరిగించడంలో కార్డియో మీకు చాలా సహాయపడుతుంది.

# ఖర్జూరంతో ఇన్ని వ్యాధులకు చెక్ పెట్టొచ్చా?



ఖర్జూరంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. రోజూ ఇవి తక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. డేట్స్ ను ఔషదాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఖర్జూరంలో ప్రొటీన్స్, ఫైబర్, విటమిన్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ దీనిని డైట్‌లో చేర్చుకోవడం వల్ల అనేక రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ప్రతిరోజూ డైట్‌లో కళ్లకు మంచిదని వైద్యులు చెబుతారు. బరువును తగ్గించడం, మలబద్ధకాన్ని దూరం చేయడంలో ఇవి అద్భుతంగా పనిచేస్తాయి. డేట్స్ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏంటో ఓసారి తెలుసుకుందాం.

**ఖర్జూరం తినడం వల్ల కలిగే ఉపయోగాలు**

ఖర్జూరంలో యాంటీయాక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని తినటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. తద్వారా గుండె జబ్బులు వచ్చే రిస్క్ పెద్దగా ఉండదు.

డేట్స్ లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది.

ఖర్జూరంలో కాల్షియం కావాల్సినంత ఉంటుంది. డేట్స్ తినడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి.

చాలా మంది మగవారిలో స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉంటుంది. ఖర్జూరం తినడం వల్ల ఆ సమస్యకు చెక్ పెటొచ్చు.

డేట్స్ మెదడు పనితీరు మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తి పెంచడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది.

ఖర్జూరంలో ఉండే పోషకాలు క్యాన్సర్ రాకుండా నిరోధిస్తాయి. అంతేకాకుండా ఇమ్యూనిటీని పెంచుతాయి.

ఇందులో ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం దరిచేరదని ఆరోగ్య తెలుపుతున్నారు.

## కొత్తకోటలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల కొత్తకోట, టీ.అర్జపురం, దొండపూడి, జె. నాయుడు పాలెం, కన్నంపేట, జెడ్. కొత్తపట్నం, గంపవాని పాలెం కళ్యాణ లోవ గ్రామల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిచింది.విద్యుత్ నిలిపి వేసిన ఆయా గ్రామాల లో విద్యుత్ కీ సంబందించిన స్తంబాలు మార్పు,ఆయా గ్రామాలు లో నెలకొన్న సాంకేతిక లోపాలు సరిచేయడం కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డిఈఈ సురేష్ బాబు తెలిపారు.

## రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించిన ఎమ్మెల్యే...

### వార్తకు స్పందన



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని మరమ్మత్తులు చేయించండి మహా ప్రభు అంటూ విశాఖ సమాచారమ్ పేపర్లో వచ్చిన వార్తకు స్పందించిన ఎమ్మెల్యే రోడ్లు మరమ్మత్తులు పై ప్రత్యేక దృష్టి సారించి రావాడ పంచాయతీ పరిధి బొట్టవానిపాలెం. నుంచి మండల ఆఫీసు సెంటర్ వరకు పనులు వేగవంతంగా పూర్తి చేయిస్తున్నారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారి జాతర



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం వాడచీపురుపల్లి. పంచాయతీ పరిధి 14 గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణమూర్తి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో గుడి వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించి, అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు మంచినీళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వియ్యపు చిన్న, కూంద్రపు మధు, సారిపల్లి జోగి నాయుడు,రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విజయ వంతం అయిన ఉచిత నేత్ర శిబిరం

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతమైంది. పోస్ట్ ఆఫీస్ దగ్గరలో వాసవి క్లబ్ న్యూ, మరియు వనిత క్లబ్ ఏర్పాటు చేసిన శంకర్ ఫౌండేషన్ సహకారం తో వైఎస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కీ సుమారు 122 మంది రోగులుకు విశాఖ శంకర్ ఫౌండేషన్ వైద్యులు పరీక్షలు చేయటం జరిగింది. వీరిలో 46 మందికి ఆపరేషన్ లు అవసరం అని విశాఖ తరలించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు కె. రమేష్, కె. నరేంద్ర, పి. అశోక్, ఫౌండేషన్ ఏరియా కో -ఆర్డినేటర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆల్లూరు జిల్లా అరకులోయ

**అరకు లోయ, (విశాఖ సమాచారమ్):** ఈ సందర్భంగా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ టూరిజం పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో 20 చోట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని పర్యాటక రంగానికి పెద్దపీట వేసి పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలక్కుండా ఉండాలని ఉద్దేశంతో టూరిజం పోలీస్ స్టేషన్ ను ప్రారంభించడం జరిగిందని అల్లూరు జిల్లా నుండి అరకులోయ ట్రైబల్ మ్యూజియం, బొర్రా మరియు దేవీపట్నం టూరిజం పోలీస్ స్టేషన్లు ప్రారంభించడం జరిగిందని దేశ విదేశాన్ని వచ్చే పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడతాయని పర్యాటక ప్రాంతాలు తెలుసుకొనుటకు మరియు ఈ పోలీస్ స్టేషన్ ఎంతో అండగా ఉంటాయని పోలీస్ స్టేషన్కు ఎమర్జెన్సీ మొబైల్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జిడి బాబు, సతీష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రజలకు నష్టం కలిగినప్పుడు నిరసనల ద్వారా ప్రభుత్వానికి ప్రజలు రకరకాల నిరసన కార్యక్రమాలు ధర్నాలు ఊరేగింపులు సభలు సమావేశాలు నిరాహార దీక్షలు అమర నిరాహార దీక్షలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం దిగి వచ్చేవరకు సమాజంలో ఉన్న ప్రతి పౌరుడు కి నిరసన తెలియజేసే హక్కు ఉందని ఆ హక్కును వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పోలీసులు సహకారంతో అణిచివేయడానికి ప్రయత్నిస్తుందే తప్ప సమస్యను పరిష్కరించడానికి ఏ మాత్రం ముందుకు రావడం లేదని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రెండు ప్రధాన సమస్యల పైన సంవత్సరాలు తరబడి ఉద్యమాలు చేస్తున్నారని అందులో ఒకటి రాజధాని భూములు ప్రభుత్వ నిర్ణయం వల్ల రాజధానికి ఒక్క రూపాయి తీసుకోకుండా 34 వేల ఎకరాలు రైతులు అమరాతి నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు వైసీపీ ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందని 1150 రోజులుగా 29 గ్రామాల ప్రజలు తమ భూములు కి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించిన తమ నిరసన ద్వారా తెలియజేసినప్పటికీ ఈ గుడ్డు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అమరావతి రాజధాని నాశనం చేయడానికి కంకణం కట్టుకుందని ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను ధ్వంసం చేసి కంకరను ఎత్తుకెళ్లిన ప్రభుత్వం చూస్తూ ఉందని దొంగలకు ప్రోత్సహిస్తుందని వెంకటరావు మండిపడ్డారు. హైకోర్టు తీర్పుతో 90% నిర్మాణాలు పూర్తయిన వాటిని పూర్తి చేయడానికి బ్యాంకుల నుండి 3000 కోట్ల రూపాయలు మంజూరు చేయించుకుని వాటి నిధులను దారి మళ్లించిన ఘనపాటి ప్రభుత్వమని సి ఆర్ డి ఏ చట్టానికి రకరకాల విన్యాసాలతో మార్పులు చేస్తూ కోర్టు చేత మొట్టికాయలు తింటూ ఈ సిగ్గులేని ప్రభుత్వానికి సిగ్గు రావడంలేదని వెంకటరావు వ్యాఖ్యానించారు. ఇక విశాఖపట్నం ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను 6,500 కోట్లు నష్టం వచ్చిందని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి నిర్ణయం తీసుకున్న దానిపై స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు 700 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా వైసిపి ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ అస్సలు పట్టించుకోవడం లేదని కేంద్రం పదే పదే పార్లమెంట్లో రాజ్యసభలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించిన వైసీపీ ప్రభుత్వానికి గాని వారికి ఉన్న 28 మంది పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు గాని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని కేంద్రంపై కనీసం నిరసనలు కూడా తెలియజేయడం తెలియని దద్దమ్మలని, గంగవరం పోర్టును అమ్మివేసినట్టే విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఉన్న ప్రభుత్వం భూమి 27 వేల ఎకరాలను పోక్స్కో కంపెనీతో ఢిల్లీలో రహస్య అవగాహన కుదుర్చుకున్నారని విశాఖలో మాత్రం వైసిపి స్టీల్ ప్లాంట్ విషయంలో డ్రామాలాడుతుందని శాసనసభలో తీర్మానం చేశామని చెప్పడం తప్ప పరిశ్రమల మంత్రి అయిన తర్వాత పరిశ్రమలన్నీ తరలిపోతున్నాయని చేతకాని మంత్రి అసమర్థ మంత్రి గుడివాడ అమర్నాథ్ గొప్ప ఘనకార్యం చేసినట్లుగా జోకర్ ల సమాధానాలు చెప్పున్నాడని పరిపాలనా రాజధాని పేరుతో ఇప్పటికే విశాఖను ధ్వంసం చేశారని భూకబ్జాలు ప్రభుత్వ ఆస్తులు తాకట్టు గంగవరం పోర్టు లో 32 వేల కోట్లు ప్రభుత్వ వాటాను కారు చౌకగా 642 కోట్లకు అదాని కి అమ్మి వేసిన ఘనులు వైసీపీ ప్రభుత్వ పెద్దలని వెంకటరావు ఘాటుగా విమర్శించారు.

నారా లోకేష్ పాదయాత్ర ప్లాప్ అయిందని జబ్బలు చరుచుకుంటున్న వైసీపీ సోషల్ మీడియా పోలీస్ యంత్రాంగం ఎందుకు ఆటంకాలు కల్పిస్తున్నారని పోలీస్ అధికారులను వెంకటరావు ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించినప్రజా హక్కులను అణచివేసిన చరిత్రలో వారందరూ కాలగర్భంలో కలిసిపోయారని అదే గతి వైసిపి ప్రభుత్వానికి పడుతుందని వెంకటరావు హెచ్చరించారు.

## ఎస్పీ ఆదేశాలతో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు

### ట్రాఫిక్ నియంత్రణ పనులు చేపట్టిన పోలీసులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ గౌతమి శాలి, ఐపీఎస్ వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది సోమవారం జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు.

అనకాపల్లి జిల్లా పోలీసులు జూదం, కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడి చేసి మూడు కేసులు నమోదు చేసి, 10మందిని అరెస్టు చేసి,రూ.12,045/- నగదు మరియు ఒక పందెంకోడి ని స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు కొత్తూరు నూకాలమ్మ ఆర్చ్ వద్ద నేషనల్ హైవే నందు అక్రమ మార్గాలను హైవే అథారిటీ వారి సహకారంతో మూసి వేయించి, ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాఫిక్ సజావుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసిన ట్రాఫిక్ పోలీసులు.నాతవరం ఎస్సై లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదాల నివారణకు మండలంలోని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాల్లో వేగ నియంత్రణ కొరకు స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేశారు.

జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబాల లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిషి జూనియర్ కాలేజ్, శ్రీ ప్రగతి జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మరియు జడ్పీ హైస్కూల్ నందు ప్రచార వాహనం ద్వారా విద్యార్థులకు ఫోక్సో, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి, 7 కేసులు నమోదు చేసి, 5గురిని అదుపులోనికి తీసుకుని, 600 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి,9 లీటర్ల నాటు సారా,7 లీటర్ల అక్రమ మద్యం

ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 11 మందిపై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 678 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా 1,40,830/ రూపాయలను విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 16 మందితో యాప్ డౌన్లోడ్

చేయించారు. ఇప్పటి వరకు 5,09,491 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,676 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

## సహిత క్లబ్ ల ద్వారా దివ్యాంగులపట్ల వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగ పిల్లలు ఏ ఇతర పిల్లలకూ తక్కువ కాదని వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి ఇతర పిల్లలతో సమానంగా అన్ని విషయాల్లో ముందుకు నడిపేందుకు 'సహిత క్లబ్'లను ఏర్పాటు చేయడం జరిగిందని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం జయలక్ష్మి అన్నారు.


ఈరోజు మేడివాడ గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సహిత విద్యా విభాగం ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో సహిత క్లబ్బులను ఏర్పాటు చేసి సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగ విద్యార్థులను కలిపి వారికి క్రీడా పోటీలు రన్నింగ్, మ్యూజికల్ చైర్, మరియు పాటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులును హెచ్ఎం జయలక్ష్మి మరియు ఉపాధ్యాయులు అప్పలనాయుడు, గోవిందరావు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు జగన్నాథం నాయుడు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ ఈ సహిత క్లబ్ లో స్కూలు హెడ్మాస్టరు, పీఈటీ, రెగ్యులర్ టీచర్, ఐఈఆర్టీ, ఇద్దరు సాధారణ విద్యార్థుల తల్లిదండ్రులు, ఇద్దరు దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల్లోని మొత్తం దివ్యాంగ విద్యార్థులు అలాగే కొంతమంది సాధారణ విద్యార్థులు ఉంటారు అని అన్నారు.అలాగే దివ్యాంగ పిల్లలను ఇతర పిల్లలతో కలిపి అన్నిస్కూలు యాక్టివిటీస్ లో ఇతర పిల్లలతో సమానంగా పాల్గొనేలా చేయడం జరుగుతుందని, దివ్యాంగ పిల్లలు కూడా తమతో సమానమే అన్నభావనను ఇతర విద్యార్థుల్లో

కలిగించేందుకు ఈ సహిత క్లబ్ లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో దివ్యాంగ విద్యార్థులు సాధారణ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగస్తులకు వేదించడమే పనిగా పెట్టుకున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ , పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్ లు ఆరోపించారు.టీడీపి ప్రభుత్వం వీఆర్ఏల వేతనాన్ని 6వేలు నుండీ 10500 చేసిందని తెలిపారు.నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన డిఎలను కుడా జగన్ రెడ్డి వెనక్కి తీసుకోవడం దారుణం అని అన్నారు. వెంటనే వీఆర్ఏ ల జీతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసనదీక్షలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా ,టీడీపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్ పాల్గొని వారికి సంఘీబావం తెలియజేశారు.ఈ సందర్భంగా వారి డిమాండ్లు




న్యాయ బద్ధమైనవి అనీ, టీడీపి అధికారంలోకి రాగానే డిమాండ్లను పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ప్రమోషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శిసబ్బవరపు గణేశ్, మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు,,వేగి కృష్ణ, కరణం పవన్ కుమార్, భూషణ్, అళ్ల జగన్, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్, యోగా, వ్యాయామం చేద్దాం -ఆరోగ్యంగా ఉందాం



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** వ్యాయామం , సైక్లింగ్ , యోగా లను దైనందిక జీవితంలో అలవాటు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ ను జయించవచ్చునిజిల్లా వైద్య శాఖధికారి బి. జగన్నాథ రావు అన్నారు. అయుష్మ మాన్ భారత్ ఆరోగ్య మేళా సందర్భంగా విద్యార్థుల తో సైకిల్ తొక్కి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవ్యాయామం చేద్దాం దృడంగా ఉందాం, వ్యాయామం చేద్దాం బి పి ని జయిద్దాం,వ్యాయామం చేద్దాం గుండె జబ్బులను జయిద్దాం, వ్యాయామం చేద్దాంఒత్తిడి ని జయిద్దాం, సైక్లింగ్ చేద్దాం ఉల్లాసంగా ఉందాం,సైక్లింగ్ చేద్దాం క్యాన్సర్ ను జయిద్దాం,సైక్లింగ్ చేద్దాం అధిక కాలరీలు తగ్గిద్దాం యోగా చేద్దాం మనసు ప్రశాంతత చేద్దాం అన్న స్లోగానలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా సీతానగరం లో వైద్య సిబ్బంది నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. సరైన జీవన శైలి , ఆహారపు అలవాట్ల ద్వారా క్యాన్సర్ దరిచేరకుండా చేయవచ్చని , కొన్ని ప్రాథమిక లక్షణాలు ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స ఇవ్వడం ద్వారా నయం చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా మహిళలో గర్భాశయ క్యాన్సర్ , రొమ్ము క్యాన్సర్ కు గురికాకుండా జాగ్రత్తపడాలని తెల్ల బట్ట తరచుగా అవ్వడం , రసి తో కూడిన రక్త స్రావం ,ఋతుక్రమం తర్వాత కూడా రక్త స్రావం జరగడం , రొమ్ములో గడ్డలు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బంది సంప్రదించాలని , పాప్ స్మియర్ పరీక్ష ద్వారా గుర్తించ వచ్చని ఆయన అన్నారు. పొగాకు , దూమ పానం , మద్య పానం , గుట్కా తరచుగా వాడటం ద్వారా క్యాన్సర్ కు గురయ్యే ప్రమాదం ఉందని సరైన జీవన శైలి , వ్యాయామం, సైక్లింగ్, యోగా , వ్యక్తి గత పరిశుభ్రత , ఆహారంలో తాజా ఆకకూరలు , పండ్లు మొదలైన వాటి ద్వారా క్యాన్సర్ ను జయించ వచ్చని డాక్టర్. జగన్మోహనరావు, అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి ఎన్ యం కె తిరుమల ప్రసాద్, వైద్యాధికారి ఉషారాణి , ఎమ్ ఈ ఒ సూర్యదేముడు , సర్పంచ్ జొన్నాడ. తేరేజమ్మ , సూపర్ వైజర్లు , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు , వాలంటీర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ సత్యవతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్బిఐ రీజినల్ మేనేజర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్టేట్ బ్యాంక్ అనకాపల్లి రీజినల్ గా నూతనంగా ఏర్పడిన నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బీహెచ్ సత్యనందం ఎంపి డాక్టర్ బి వి సత్యవతి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా చీఫ్ మేనేజర్స్ వి సర్వేశ్ కుమార్ , ఆర్.రవి కుమార్ , ఎస్బిఐ అనకాపల్లి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లక్ష్మీపతీ, జి ఉదయ్ కుమార్ గారు, ఎస్ జ్ఞానేశ్వర్ రావు ,. ఎస్బిఐ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# నూతన మోటార్ వాహనాన్ని ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వ్యాపార రంగానికి విశాఖ ఎంతో అనుకూలమైనదని జ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె 3వ జోన్ రేస్వానిపాలెం లోని హర్ష మోటార్స్ షోరూమ్ లో హీరో xoom ఎక్స్ టెక్ అనే నూతన మోటార్ వాహనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం వ్యాపార రంగానికి ఎంతో అనుకూలమైనదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలన రాజధాని తో పాటు పరిశ్రమలు, ఐటి, పర్యాటక తదితర రంగాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, విశాఖ నగరం దశమూలల విస్తరించి నగరావృతి చెందుతున్న తరుణంలో ఇటువంటి షో రూమ్ లో ఏర్పాటు చేసి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మన రేసవానిపాలెంలో హర్ష మోటార్స్ షోరూం నందు యువతను ఆకట్టుకునే నూతన మోటార్ వాహనాలు తో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే వాహనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## ఏనుగుల గుంపు ఆకస్మిక దాడిలో మృతి చెందిన దేశి నాయుడుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏనుగుల ఆకస్మిక సంఘటనా విశయం తెలుసుకున్నదే తడువుగా విజయవాడ నుంచి నేరుగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి చేరుకునీ పోస్ట్ మార్టం సకాలంలో జరిగేలా వైద్య సిబ్బందికి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుఏనుగు దాడిలో మృతి చెందిన బలిజిపేట మండలం చెల్లింపేట గ్రామానికి చెందిన అడపా దేశినాయుడు(70) కుటుంబ సభ్యులను మంగళవారం స్థానిక శాననసభ్యులు ఎమ్మెల్యే అలజంగి జోగారావు జిల్లా కేంద్రంలో గల జిల్లా ఆసుపత్రి వద్ద పరామర్శించారు. విజయవాడ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జోగారావు విషయం తెలుసుకున్న వెంటనే పార్వతీపురం చేరుకొని మార్చురీ వద్ద ఉన్న దేశినాయుడు మృత దేహాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించిన విషయాలను తెలుసుకునీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగినది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయాన్ని వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. మృతుడు కుటుంబానికి ఎమ్మెల్యే జోగారావు తో పాటు ఆ గ్రామ సర్పంచ్ రంభ శ్రీనివాసరావు, జేసిఎస్ బలిజిపేట మండల కన్వీనర్ గంటేడ శ్రీరాములు నాయుడు, మండల నాయకులు, పెద్దలు జరిగిన ఘటనకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరపుపబ్లిక్ థియరీ ఎగ్జామి నేషన్స్ జరుగునని ఈ పరీక్షలకు ముం దుగా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలను పగడ్బందీ గా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి పేర్కొన్నారు..సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆర్ ఐ ఓ ఉమ రాణి ,ఇతర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వ హించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సులమొదటి, రెండవ సంవత్సరపుప్రాక్టికల్ పరీక్షలు,

ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ జరగనున్నదని ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనన్నారు పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మరియు వైద్య సిబ్బంది అందు బాటులో ఉండాలని తెలిపారు. ఆర్ ఐ ఓ అనురాధ మాట్లాడుతూ జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 15 న నీతి మరియు మానవ విలువల పరీక్ష మరియు ఫిబ్రవరి 17 న పర్యావరణ విద్య పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడుతుంది. పై పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రధాన పరీక్షలు రాయడానికి అర్హులు అవుతారని పేర్కొన్నారు. కోర్సులకు సంబంధించి అనకాపల్లి జిల్లా లో మొదటి సంవత్స రం విద్యార్థులు 10568, రెండవ సంవత్సరం విద్యార్థులు 13100 మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణ 65 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్నట్లు ఆర్ ఐ ఓ వివరించారు..ఈ సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారిణి ఉమా రాణి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిణి బి.సుజాత, జిల్లా వైద్యాధికారి హేమంత్, ఎపిఇపిడిసిఎల్ రమణ మూర్తి, అదనపు ఎస్పీ సత్యనారాయణరావు ఇతర అధికారులు పాల్గొన్నారు

## జీవీఎంసీ స్థానిక 82 వ వార్డు నర్సింగ్ రావు పేట చవితిని వీధి ప్రాంతాలలో కార్పొరేటర్ మందపాటి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 82 వ వార్డు సింగరావుపేట, చవితిన వీధి ప్రాంతాల్లో కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్సిపి పట్టణ శాఖ అధ్యక్షులుమందపాటి జానకిరామరాజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారురాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికముగా స్థిరపడాలని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చవితిని కాంతం, చవితిని నూకరాజు, చవితిని పాల్గుణ, కూండ్రపు సత్తిబాబు, చింత రాంజీ, సతీష్ రెడ్డి, ఖాతా ముఖేష్, మురళి, కాపారపు దివాకర్, యనమలపూడి చందు, కోన ఉమా, పేలూరు కళ్యాణ్, ఈతలపాకు శివ, బొండా వాసు, డొంక సత్తిబాబు, పాలిక మనోహర్, కే నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకులకు నష్టం చేసే ఫేస్ యాప్ ను రద్దు చేయాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్రామ రెవిన్యూ సహాయకులు సమస్యలు ను పరిష్కరించాలి.కనీస వేతనం 26,000 ఇవ్వాలి. సమస్యలు పరిష్కారం చేయాలి ఫిబ్రవరి 14 తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాచేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూవిఆర్ఎల ఉద్యోగాలకు ఎసరుపెట్టే ఎపి ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలి. విఆర్ఎలకు రోజువారి పనికి సంబంధించిన హాజరు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు విఆర్ఏ జీతాలకే గాక ఉద్యోగాలకు కూడా ఎసరు పెట్టే ప్రమాదం దాగి ఉందని అందుకే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.ఈ కొత్త ఫేస్ యాప్ హాజరు విధానం ద్వారా ఎవరి సెల్ ఫోన్ లో వారే స్వయంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశంలో నిలబడి ఫోటో తీసి ప్రభుత్వం తయారు చేసిన యాప్ ద్వారా హాజరు పంపించాలినీ విఆర్ఎలకు అత్యధిక మందికి చదువు రానివారు. అందులోనూ అత్యధిక మందికి సొంత స్మార్ట్ ఫోన్లు లేవు పైగా ప్రభుత్వం నిర్ణయించిన యాప్ లను డౌన్లోడ్ చేసుకొని ఫోటోలు పంపించగల అనుభవం లేనివారు.అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకొని హాజరు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించటం కార్మికుల బ్రతుకును వీధులపాలు చేయటమే.ప్రభుత్వం చెప్పినట్లుగా తన ఫోటో తాను తీసుకొని పంపించకపోతే తాను రోజంతా పని చేసిన వృధా కిందే లెక్క. ఎందుకంటే సక్రమంగా ఫోటో పంపకపోతే ఆ కార్మికుడికి హాజరు పడదు.హాజరు పడకపోతే జీతం కట్ అవుతుంది. వరుసగా 4 లేక 5 రోజులు హాజరు పడకపోతే పని దొంగ కింద లెక్క గట్టి ఉద్యోగం ఊడబెరికే ప్రమాదం ఉంది అని అన్నారులి

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి ఈశ్వరరావు మాట్లాడుతూఈ కొత్త విధానం పూర్తిగా అమలు అయితే పండగలు, ఇతర సెలవులు కూడా అమలు కావు. విఆర్ఏలుబానిసల్లాగా పని చేయాల్సి ఉంటుంది. ఇంతటి ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్న నూతన హాజరు విధానం (ఎ.పి.ఎఫ్.ఆర్.ఎస్) విఆర్ఎ సిబ్బందికి ఉరితాడు లాంటిదే. ఈ విధానాన్ని తక్షణమే రద్దుచేసి విఆర్ఎలక ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గ్రామ రెవిన్యూ సహాయకులకు కనీస వేతనం రూ.లి26000/-లు ఇవ్వాలని, డిఎ తో కలిపి వేతనం చెల్లించాలని, నామినీలను విఆర్ఎలుగా నియమించాలని, అర్హులకు ప్రమోషన్స్ ఇవ్వాలి, 65 సం.లు దాటి చనిపోయిన విఆర్ఎ కుటుంబంలో కంపాసినేట్ గ్రౌండ్ క్రింద కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ముఖ్యమంత్రిగారు వీఆర్ఎలకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీనీ నేటికి అమలు కాలేదని,కేవలం 10,500/-లతో విఆర్ కుటుంబాలు బ్రతకటం ఎంత కష్టమో ప్రభుత్వ పెద్దలకు తెలియనిది కాదు.ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించినా ఫలితం లేకపోవటంతో గత్యంతరం లేక ఆందోళన బాట పట్టాల్సి వచ్చింది. గత సాంప్రదాయాలకు భిన్నంగా ఇచ్చిన డిఎ ను వేతనం నుండి రికవరీ చెయ్యటం దుర్మార్గం. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఉద్యోగులకు ఇచ్చిన మధ్యంతర భృతి తిరిగి రికవరీ చేయరాదని స్పష్టంగా చెప్పింది. ఇదే న్యాయం విఆర్ఎల డిఎ రికవరీ విషయంలో కూడా వర్తిస్తుంది. కావున ప్రభుత్వం తక్షణం డిఎ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకొని డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాము. అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలి.

ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని గ్రామ రెవెన్యూ సహాయకులకు వర్తింప చేయాలని చేస్తున్నామని అన్నారు ధర్నా అనంతరం ఏవో కి కలెక్టరేట్లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు కోశాధికారి గొర్ల వెంకటరమణ వీఆర్ఏ సంఘం కార్యదర్శి కృష్ణ. గోపి వర్ణీ సూరయ్య సుదర్శన విజయ్ పుష్ప తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విజయరామరాజుపేట మరిడిమాంబ ఉత్సవానికి భారీ ఎత్తున ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని విజయరామరాజుపేటలో వెలసి ఉన్న మరిడిమాంబ వారి మహోత్సవం ఈ నెల 16న అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయని గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ల శివరామ సత్యనారాయణ , పలకారాము తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు అమ్మవారి ఉత్సవ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయరామరాజుపేటలో ప్రజలు కులాలకతీతంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సమిష్టిగా నిర్వహిస్తూ వస్తోందని అన్నారు. పూర్వీకుల చెప్పిన ప్రకారం సుమారు 116 సంవత్సరాల చరిత్ర ఈ అమ్మవారి ఆలయానికి ఉందని తెలిపారు. మంగళవారం అమ్మవారి పుట్టక, ఘటాలు ఊరేగింపు, బుధవారం పురాతన జానపద కళ అయిన నక్కల బాగోతం కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు. అమ్మ వారి పండగకు విజయరామరాజుపేట లోని ప్రజలందరూ దూరపు ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఉత్సవం సందర్భంగా గురువారం రాత్రి నేల వేషాలతో పాటు భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . విజయరామరాజుపేట ప్రాంతమంతా విద్యుత్ దీపాలంకరణ ఇప్పటికే ప్రారంభమైంది. పండగ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా ఆలయ నిర్వాహకులు తీర్చిదిద్దుతున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుద్దేశ్వరరావు ఆళ్ల సూర్య రామకృష్ణ, కార్యదర్శి ఉగ్గిన నరసింగరావు, బొబ్బిలి అప్పారావు, పలకా సత్యనారాయణ, పోలారపు త్రినాధ, ఆడారి కుమారస్వామి, బొట్టా చిన్ని యాదవ్, పూడి త్రినాధ, కుండల రామకృష్ణ, తుట్ట రమణ, ముగడ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప రాజనీతిజ్ఞుడు దామోదరం సంజీవయ్య



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** తొలితరం మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చెరగని స్థానమని ఎన్నో సంస్కరణలు సంక్షేమానికి కృషిచేసిన దార్శినికుడు దామోదరం సంజీవయ్య అంటూ పలువురు దళిత బహుజన సంఘాల నాయకులు నివాళులర్పించారు. మంగళవారం స్థానిక బాపూజీ కళామందిర్ ఎదురుగా దామోదరం సంజీవయ్య పార్కులో దళిత బహుజన సంఘాల జెఏసి నాయకులు ముఖ్య అతిధులుగా హాజరై కంఠ వేణు, త్కెక్వాండో శ్రీను, పిట్టా చంద్ర పతిరావు, ఎల్. అనంతరావు, యజ్జల గురు మూర్తిలు దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో డాక్టర్ దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ నిబద్ధత గల దామోదరం సంజీవయ్యను తొలి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన సమయంలో కొంత మంది గిట్టని వ్యక్తులు అపవాదులు ప్రచారం చేసినప్పట్టికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా నీతి నిజాయితీగల దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా అతి చిన్న వయస్సులోనే 38 ఏళ్లకే నాటి కాంగ్రెస్ అధిష్టానం నియమించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో ఆనేక మార్లు మంత్రి పదవి నిర్వహించారన్నారు. రెండు సార్లు ఏఐసిసి అధ్యక్షులుగా పదవి చేయడం ఆయన ప్రత్యేకతన్నారు. ఆయన ముఖ్యమంత్రి ఉన్న సమయంలో దళితులకు 6 లక్షల ఎకరాల ప్రభుత్వ బంజీర భూమిని పంపిణీ చేయడం ఒక చారిత్రక నిర్ణయమన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కోసం శ్రీకాకుళం జిల్లాలో వంశదార ప్రాజెక్టు శంఖుస్థాపన చేసింది సంజీవయ్యేనన్నారు. నేడు శ్రీకాకుళం జిల్లాలో వంశదార,స్వర్ణముఖి, నాగావళి, వేదావతి నదీ జలాలు సాగు రైతుల పొలాల్లో ప్రవహించి పంటలు బాగా పండే విధంగా కృషిచేసింది దామోదరం సంజీవయ్యేనని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసారు. వృద్ధాప్య పింఛన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పరిపాలన సౌలభ్యం కోసంతెలుగులో కార్యాకలాపాలు జరిగేలా ఉత్తర్వులు జారీ చేసింది దామోదరం సంజీవయ్యేనన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు లకినేని రవికుమార్, అర్జి కోటి, కోసూరు ఉదయ్‌కుమార్, అర్జి ఈశ్వరరావు, జె. రామారావు,పెయ్యిల చంటి,పి.యస్.ఎన్.ఆర్. శర్మ, పుక్కల్ల నవీన్, తాళ్లడ శేఖర్, కిరణ్‌రెడ్డి, అర్జీ శ్రీకాంత్, నల్లబారికి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ర్యాలీ ఆరోగ్యాన్ని ఇస్తుంది



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ ఫర్ హెల్త్‌ను జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి జెడ్‌పీ సెంటర్ వరకు సాగింది. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని సొంతం చేసుకునేందుకు సైక్లింగ్ దోహదపడుతుందని.. సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకోవాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూచించారు. సైక్లింగ్ ట్రాక్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల దశలోనే పిల్లలకు సైక్లింగ్‌ను అలవాటు చేయడం వల్ల వారి భవిష్యత్ ఆరోగ్యానికి మంచి పునాది పడుతుందని డీఎంహెచ్‌వో డా. ఎం.శాంతిప్రభ పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్, డెమో సీహెచ్ఎస్‌వీడీవీ ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488